# బలగం TV
BALAGAM
నిజమే మా బలం..ప్రజలే మా బలగం

BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com

హైదరాబాద్ బుధవారం , 05 ఆగస్టు-2026 | balagamtv100@gmail.com | పేజీలు-8


విద్యార్థుల హాజరు శాతం పెంచాలి



తెలుగుజాతి గర్వించేలా అమరావతి



## నగరంలో పెద్ద ఎత్తున కల్తీ మసాలాల తయారీ



- 25 టన్నుల కల్తీ మసాలా దినుసులు స్వాధీనం
- 13 మసాలా వ్యాపార సంస్థల్లో సోదాలు
- కల్తీ మసాలాలలో క్యాన్సర్ వంటి ప్రమాదాలు
- కల్తీలపై సిట్ ద్వారా దర్యాప్తు చేపడతాం
- ఇప్పటికే ముగ్గురు నిందితుల అరెస్టు
- నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ వెల్లడి

వివరాలు 3లో..

# కాళేశ్వరం విలువ తెలిసి వస్తోంది

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్, ఆగస్టు 04 : ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథ కం ద్వారా గోదావరి జలాలు ఎదురెక్కడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని పటాపంచలు చేస్తూ కాళేశ్వరం ప్రాజెక్టు తన ప్రాముఖ్యతను మరోసారి నిరూపిస్తోందని అన్నారు. రివర్స్ పంపింగ్ ద్వారా శ్రీరాంసాగర్ వరద కాలువను పునరుజ్జీవింపజేస్తూ.. వరద కాలువలోని రాంపూర్, రాజేశ్వరరావుపేట పంప్‌హౌస్‌ల నుంచి నీటిని ఎత్తిపోసి సుమారు 2 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందిస్తూ తెలంగాణ రైతుకు కాళేశ్వరం ప్రాజెక్టు భరోసాను ఇస్తుందని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ ఎన్ని అబద్దాలు ప్రచారం చేసినా, ఈ నీటిని తమ పొలాల్లో చూస్తున్న తెలంగాణ రైతన్నలకు నిజాలే మిటో తెలుసని వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయనఎక్స్‌వేదికగా కాంగ్రెస్ ఆరోపణలు తిప్పికొట్టారు. ఎస్సారెస్పీకి కాళేశ్వరం జలాలు ఎదురెక్కుతున్న వీడియోను షేర్ చేశారు.

# ప్రభుత్వ కార్యాలయాలకు టీ-ఫైబర్ ద్వారా ఇంటర్నెట్

- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశం



హైదరాబాద్, ఆగస్టు 04 : తెలంగాణలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సెప్టెంబర్ 1 నుంచి టీ-ఫైబర్ ద్వారానే ఇంటర్నెట్ సేవలు అందించాలని అధికారులను ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో టీ-ఫైబర్ సేవల విస్తరణపై మంత్రి ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. నిర్ణీత గడువులోగా రాష్ట్రం లోని ప్రతి ప్రభుత్వ కార్యాలయానికి టీబైర్ కనెక్టివిటీ కల్పించాలని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 1 తర్వాత ఏ ప్రభుత్వ శాఖ కూడా ప్రైవేట్ ఇంటర్నెట్ సేవలను వినియో గిస్తూ బిల్లులు చెల్లించవద్దని మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ నిధుల ఆదాతో పాటు మిగతా 3లో..

## అగమ్య గోచరంగా

# ప్రభుత్వాసుపత్రులు

- ప్రత్యేక వైద్యసేవలు అందక ప్రజల ఇక్కట్లు
- కమిషనర్ లేక గాలిలో దీపంలా వైద్యవిధాన పరిషత్
- సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శలు



హైదరాబాద్,ఆగస్ట్4 : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వాస్పత్రుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలకు అవసరమైన గైనకాలజీ, ఆర్థోపెడిక్, యూరాలజీ, పీడియాట్రిక్ తదితర ప్రత్యేక వైద్య సేవలను అందించే తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిస్థితి కమిషనర్ లేక గాలిలో దీపంలా మారడం శోచనీయమని తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా హరీశ్‌రావు పోస్టుపెట్టారు. గత రెండు నెలలుగా పూర్తిస్థాయి అధికారి లేకపోవడంతో పరిధిలోని ఎంసీహెచ్, జిల్లా ఆస్పత్రులు, ఏరియా ఆస్పత్రులు, సీహెచ్సీ మొత్తంగా 184 ఆస్పత్రుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆస్పత్రుల పనితీరు, ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, వైద్యుల హాజరు, ల్యాబ్ పరీక్షలు, మందుల లభ్యత తదితర అంశాలను పర్యవేక్షించే అధికార యంత్రాంగమే లేకుండా పోయిందని హరీశ్‌రావు చెప్పుకొచ్చారు. మిగతా 3లో..

# క్షుద్ర పూజల ఆరోపణలు..

- టీపీసీసీ చీఫ్‌కు హరీశ్ లీగల్ నోటీసు



హైదరాబాద్, ఆగస్టు 04: టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌కు మాజీ మంత్రి హరీశ్‌రావు లీగల్ నోటీసులు పంపారు. హరీశ్‌రావు క్షుద్ర పూజలు నిర్వహించారని మహేశ్ చేసిన వ్యాఖ్యలు పరువుకు భంగం కలిగించేలా ఉన్నాయని పేర్కొంటూ తన న్యాయవాది ద్వారా నోటీసులిచ్చారు. ఎలాంటి ఆధారాలు లేకుండా తనపై చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని, అవి తన వ్యక్తిగత, రాజకీయ ప్రతిష్ఠకు నష్టం కలిగించే ఉద్దేశంతో చేసినవేనని పేర్కొన్నారు. ఆధారాల్లేని ఆరోపణలు కాంగ్రెస్ నాయకుల మానసిక అసమతుల్యతకు నిదర్శనమని హరీశ్ తరఫు న్యాయవాది వ్యాఖ్యానించారు. మహేశ్ వెంటనే తన వ్యాఖ్యలను వెనకి తీసుకొని క్షమాపణ చెప్పాలని, లేకపోతే పరువు నష్టం దావా వేస్తామని న్యాయవాది స్పష్టం చేశారు.

## తమిళనాట రాజకీయ రచ్చ.. త్రిషపై పరోక్ష విమర్శలు



- ఉదయనిధి అరెస్ట్.. కోర్టు ఆదేశాలతో విడుదల

వివరాలు 3లో..

# నిరుద్యోగులతో సర్కార్ వ్యాపారం..

- ఉద్యోగ పరీక్షలకు భారీగా ఫీజు వసూళ్లు!
- ఉద్యోగార్థులకు ఉచిత దరఖాస్తు అంటూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ఎగవేత
- వయోపరిమితి పెంచాలి.. ఫీజు తగ్గించాలి
- బీఆర్ఎస్ ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



హైదరాబాద్, ఆగస్టు 04: నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను విస్మరించిన కాంగ్రెస్ సర్కార్.. ఉద్యోగ పరీక్షల దరఖాస్తు ఫీజుల పేరిట నిరుద్యోగ యువతతో వ్యాపారం చేస్తున్నదని బీఆర్ఎస్ ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి మండిపడ్డారు. ఎస్సై పోస్టుకు రూ. 1,500, కానిస్టేబుల్ పోస్టుకు రూ. 1,000 దరఖాస్తు ఫీజులను వసూలు చేస్తూ నిరుద్యోగులను దగా చేస్తున్నదని ధ్వజమెత్తారు. అధికారంలోకొస్తే ప్రభుత్వ ఉద్యోగాల పరీక్షలకు ఎలాంటి దరఖాస్తు ఫీజులు వసూలు మిగతా 3లో..

# ప్రతి గింజకూ లెక్క చెప్పాల్సిందే

- డిఫాల్ట్ మిల్లర్ల నుంచి ప్రతి పైసా,ప్రతి గింజనూ వసూలు చేస్తాం
- పదేండ్ల సీఎంఆర్‌పై సమగ్ర ఆడిట్
- డిఫాల్ట్ మిల్లర్లపై ఉకుపాదం
- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



హైదరాబాద్, ఆగస్టు 04: రైస్ మిల్లర్లు తమ వద్ద ఉన్న ప్రతి గింజకూ లెక్క చెప్పాల్సిందేనని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హెచ్చరించారు. కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) వ్యవస్థపై పన్నెండు సంవత్సరాల కార్యకలాపాలపై సమగ్ర ఆడిట్ నిర్వహించాలని నిర్ణయించినట్టు తెలిపారు. మంగళవారం ఆయన సచివాలయంలో ధాన్యం సేకరణ, సీఎంఆర్ బకాయిలు, ఎఫ్‌సీఐకి అప్పగించిన బియ్యం, జిల్లాల వారీగా, మిల్లర్ల వారీగా పెండింగ్ డిఫాల్ట్‌లు, రికవరీల పురోగతి, విజిలెన్స్ కేసులు, న్యాయపరమైన చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రభుత్వ ప్రధాన లక్ష్యం ప్రజల సొ మ్ముతో కొనుగోలు చేసిన ధాన్యాన్ని, ప్రభుత్వానికి రావలసిన ప్రతి రూపాయిని తిరిగి రాబట్టడమేనని స్పష్టంచేశారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ జనరల్ డీఎస్ చౌహాన్, పౌరసరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర ధాన్యంపై నిర్వహించిన తనిఖీలు, రికవరీపై నివేదిక సమర్పించారు. రాష్ట్ర వ్యాప్తంగా రైస్ మిల్లుల్లో తనిఖీలు, స్టాక్ రిజిస్టర్ల పరిశీలన, కొనుగోలు రికార్డులతో సరిపోల్చడం, మిగతా 3లో..

# అభ్యంతరకర పోస్టులు పెడితే ఫిర్యాదు చేయడం తప్పా

- డిసిపి ఆనంద్‌బాబును ఎందుకు బదిలీ చేశారు
- రాహుల్‌పై విమర్శలు చేస్తే ఇలాగే వదిలేస్తారా
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్‌పై కిషన్ రెడ్డి విమర్శలు



హైదరాబాద్, ఆగస్టు 04 : ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై అభ్యంతరకర పోస్టులు పెట్టిన వారిపై ఫిర్యాదు చేయడం రాజ్యాంగ హక్కు అని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మెటాపై కేసు నమోదు చేసిన డీసీపీ ఆనంద్ బాబుని తెలంగాణ ప్రభుత్వం బదిలీ చేసిందని పేర్కొన్నారు. మంగళవారం కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగం ప్రకారం పని చేసిన ఆ అధికారిని సీఎం రేవంత్‌రెడ్డి శిక్షించారని తెలిపారు. రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు రేవంత్‌రెడ్డి ఆ డీసీపీని ట్రాన్స్‌ఫర్ చేశారని ఆరోపించారు. చట్టప్రకారం నడిచే అధికారులపై సీఎం వేటు వేస్తున్నారని ధ్వజమెత్తారు. గత కేసీఆర్ ప్రభుత్వం ఫోన్‌ట్యాపింగ్ చేసి అధికార దుర్వినియోగం చేసిందని కిషన్‌రెడ్డి మండిపడ్డారు. ఇప్పుడు రేవంత్ ప్రభుత్వం అదే తరహాలో మిగతా 3లో..

## సమగ్ర అభివృద్ధికి విద్యనే కీలకం



- విసిల సమావేశంలో గవర్నర్ శివప్రతాప్ శుక్లా

వివరాలు 3లో..

# మత్స్యకారులకు ఇన్సూరెన్స్ సౌకర్యం

- మంత్రి వాకిటి శ్రీహరి వెల్లడి



హైదరాబాద్, ఆగస్టు 04 : మత్స్యకారులకు ఇన్సూరెన్స్, మోపెడ్‌లు, రిటైల్ షాపుల ఏర్పాటుకు కార్యాచరణ రూపొందించాలని మంత్రి వాకిటి శ్రీహరి నిర్ణయించారు. ప్రతి మూడు నెలలకు మత్స్యకార సంఘాల అధ్యక్షులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించడం, ఉచిత చేప పిల్లల పంపిణీ పథకం కొనసాగింపుపై సమావేశంలో చర్చించారు. పెండింగ్ బకాయిల విడుదలకు ప్రత్యేకంగా కృషి చేస్తామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. మత్స్యకారుల సంక్షేమంపై మంత్రి వాకిటి శ్రీహరి మిగతా 3లో..

బలగం TV BALAGAM

balagamtv100@gmail.com

# టీ కోసం వెళ్లొచ్చే సరికి ఇంట్లో దొంగతనం



నిజామాబాద్,ఆగస్ట్4 : నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని దుబ్బ ప్రాంతంలో సోమవారం అర్ధరాత్రి అనంతరం తాళం వేసి ఉన్న ఓ ఇంట్లో దొంగతనం జరిగింది. ఇంటి యజమాని అర్ధరాత్రి సమయంలో ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లి వచ్చేసరికి దొంగతనం జరిగినట్లుగా పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. మూడో టౌన్ ఎస్ఐ హరిబాబు కథనం ప్రకారం.. నిజాబాద్ జిల్లా కేంద్రంలోని దుబ్బా ప్రాంతానికి చెందిన సాయి అనే వ్యక్తి సోమవారం రాత్రి 12 గంటల సమయంలో ఇంటికి తాళం వేసి రైల్వే స్టేషన్ వద్ద టీ తాగేందుకు వెళ్లాడు. తిరిగి గంట తర్వాత ఒకటింటికి ఇంటికి వచ్చేసరికి ఇంటి తాళం పగలగొట్టి, ఇంట్లోని వస్తువులన్నీ చిందరవందరంగా ఉండడంతో రెండు గంటల సమయంలో తనకు ఫోన్ చేశాడు. ఘటనా స్థలానికి వెళ్లి చూడగా మూడు తులాల బంగారం దొంగతనం జరిగినట్లు బాధితుడు వెల్లడించాడు. ఘటనా స్థలాన్ని నగర సీఐ శ్రీనివాస్ రాజ్ పరిశీలించి క్లూస్ టీం తో ఆధారాలు సేకరించినట్లు తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు నిర్వహిస్తున్నట్లుగా ఎస్ఐ హరిబాబు వెల్లడించారు.

# తల్లిపాల వారోత్సవ వేడుకలు

- **బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతపై వివరణ**




పెద్దపల్లి,ఆగస్ట్4 : పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని పలు గ్రామాల్లో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అంగన్వాడీల ఆధ్వర్యంలో మంగళవారం వేడుకలను నిర్వహించారు. కొలనూర్, నాంసానిపల్లి, గోపరపల్లి, హరిపురం గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతను బాలింతలకు తెలియజేశారు. పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు తాగించడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుందని పేర్కొన్నారు. బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలనే తాగించాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తల్లిపాలు శ్రేష్టమని తెలిపారు. పిల్లలకు అక్షర అభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలను చేశారు. ఆయా గ్రామాలలో ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో సర్పంచులు ప్లలె కనకయ్య, గంగిశెట్టి ప్రభాకర్, గారవేణి విజయ-నాగరాజు యాదవ్, మద్యవేని రవి యాదవ్, ఐసీడీఎస్ సూపర్వైజర్ పద్మ, ఉప సర్పంచ్ పాకాల సంపత్ రెడ్డి, బొంగాని రాజయ్య గౌడ్, పాకాల కరుణాకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది, స్వశక్తి మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టారాజ్యంగా నీటి పన్ను వసూళ్లు

- **వైరా మున్సిపల్ కార్యాలయం ముందు బిఆర్ఎస్ ధర్నా**

ఖమ్మం,ఆగస్ట్4 : వైరా మున్సిపాలిటీ పరిధిలో గత కొంతకాలంగా వసూలు చేస్తున్న మంచినీటి పన్నుల బకాయిలు ఎలాంటి తీర్మానం లేకుండా సిబ్బంది ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్నారని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్, సిపిఐ, సిపిఎం కౌన్సిలర్లు కట్టా స్వరూప రాణి, తిరుపతి, శివకుమారి, చిలక చిన్న కోటయ్య, కిన్నెర కృష్ణ, మాదిరిని సునీత, దుర్గాప్రసాద్, నల్లమోతు శైలజ, జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జున రావు, బాణాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. మున్సిపాలిటీ ఏర్పడిన దగ్గర్నుండి సుమారు 8 సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మంచినీటి పనులు వసూళ్లు జరగలేదని, కానీ వైరా మున్సిపాలిటీ పరిధిలో సిబ్బంది మూడు సంవత్సరాల బిల్లును ఒకేసారి వసూలు చేస్తూ సామాన్య ప్రజలపై అధిక భారం మోపుతున్నారన్నారు. దీన్ని అరికట్టేందుకు మున్సిపల్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహిస్తు న్నామని తెలిపారు. ఎలాంటి ఆన్‌లైన్ బిల్లులు లేకుండా కేవలం ఆఫ్ లైన్ ద్వారా బిల్లులు వసూలు చేయడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కనీసం కౌన్సిల్ తీర్మానం లేకుండా త్రాగునీటి బిల్లులు ఎలా వసూలు చేస్తారని కమిషనర్‌ను వారు ప్రశ్నించారు. దీనికి కమిషనర్ స్పందిస్తూ.. ఆన్‌లైన్ బిల్లులు వచ్చేవరకు సిబ్బంది తాగునీటి బిల్లులు వసూలును తాత్కాలికంగా నిలిపివేస్తారని హామీ ఇచ్చారు. వారం రోజుల్లో కౌన్సిల్ సమావేశం నిర్వహించి తీర్మానం ప్రతిపాదిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ అధ్యక్షుడు మద్దెల రవి, అప్పం సురేష్, పట్టణ మహిళా మాజీ అధ్యక్షురాలు బానోత్ సక్కుబాయి, నాయకులు మాదినేని దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల హాజరు శాతం పెంచాలి

- **బోధన అభ్యసన పద్ధతులు మెరుగు పడాలి**
- **ఆటపాటలతో పాటు ఆరోగ్య పరిరక్షణ కూడా ముఖ్యం**
- **భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీఈఓ వాసంతి**



భద్రాద్రి కొత్తగూడెం,ఆగస్ట్4 : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెంచుతూనే బోధన అభ్యసన పద్ధతులు మెరుగుపర్చాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీఈఓ వి.వాసంతి అన్నారు. చదువుతో పాటు ఆటల పట్ల విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని,చదువు, క్రీడలతో పాటు విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మంగళవారం బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలను ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి తరగతి గదుల్లో ఉపాధ్యాయుల బోధనను పరిశీలించారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థుల ప్రగతిని తెలుసుకునేందుకు పాఠ్యాంశంలో ప్రశ్నలు వేస్తూ వారి నుంచి సమాధానాలు రాబట్టారు. విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడంతో పాటు అభ్యసన పద్ధతులను మెరుగుపర్చి విద్యార్థుల నుంచి మంచి ఫలితాలు సాధించాలన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం నుంచి వచ్చిన పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు ఇచ్చారా, ఇచ్చిన పుస్తకాల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశారా అని అడిగి తెలుసుకున్నారు. చదువుతో పాటు ఆటల పట్ల విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని, అంతేకాకుండా చదువు, క్రీడలతో పాటు విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని పీడీ విద్యాసాగర్‌కు సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజన నిర్వహణతో పాటు పాఠశాల పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అనంతరం అంజనాపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి అక్కడ 3వ తరగతి విద్యార్థులతో అభ్యసన చేయించారు. ఇంగ్లీష్ పదాలకు అర్థాలు చెప్పాలని వారిని అడిగి సమాధానాలు రాబట్టారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యం మరింత పెంచేలా ఉపాధ్యాయులు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ యదుసింహరాజు, ఇన్‌చార్జి హెచ్‌ఎం రామకృష్ణ, పీడీ విద్యాసాగర్, పాఠశాలల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తెలుగుజాతి గర్వించేలా అమరావతి







- **మంత్రులు అనగాని సత్యప్రసాద్, సవిత**
- **2028 నాటికి నిర్మాణాలు పూర్తి**
- **అద్భుతంగా మంత్రులు, ఎమ్మెల్యే,ఎమ్మెల్సీల నివాసాలు**
- **జోరుగా రాజధాని రహదారుల నిర్మాణాలు**

అమరావతి ఆగస్టు, 4 : తెలుగు జాతి గర్వించేలా రాజధాని అమరావతిని సీఎం చంద్రబాబు నిర్మిస్తున్నారని, 2028 ఆగస్టు నాటికి మొదటి విడత నిర్మాణాలు పూర్తి చేస్తామని రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్, ఎస్.సవిత తెలిపారు. అబద్ధపు పునాదులపై ఏర్పడిన వైసీపీ ఆనాడు అమరావతి గ్రాఫిక్స్ అని తప్పుడు ఆరోపణలు చేసి పబ్బం గడుపుకుందన్నారు. గ్రాఫిక్స్ కు, వాస్తవాలకు జగన్ కు తేడా తెలియదా..? అని ప్రశ్నించారు. జగన్ విధ్వంసపు క్రెడిట్ ఎవ్వరికీ అక్కర్లేదని, తమ ప్రభుత్వానికి అభివృద్ధి అని స్పష్టం చేశారు. చదువు గురించి జగన్ ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదని, స్టాన్ ఫోర్డ్ యూనివర్శిటీలో చదువుకున్న మంత్రి నారా లోకేశ్ తో ఆయనకేంటి పోలికని ఎద్దేవా చేశారు. రాజధాని అమరావతి పనులను మంత్రులు అనగాని సత్యప్రసాద్, నారాయణ, ఎస్.సవిత మంగళవారం పరిశీలించారు. తొలుత మంత్రుల నివాసాలను తరవాత సచివాలయం, హెచ్ ఓడీ ఐకానిక్ టవర్లను, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల టవర్లను పరిశీలించారు. ఇప్పటికే పూర్తయిన మంత్రులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల నివాసాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలపై మంత్రులు ఆనందం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా తమను కలిసిన విలేకరులతో మాట్లాడారు. ముందుగా మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ, అబద్ధపు పునాదులపై ఏర్పడిన వైసీపీ అమరావతిలో గ్రాఫిక్స్ నిర్మాణాలంటూ తప్పుడు ప్రచారాలు చేసిందన్నారు. గ్రాఫిక్స్ కు, వాస్తవాలకు జగన్ కు తేడా తెలియదా..? అని ప్రశ్నించారు. చదువు గురించి జగన్ ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదన్నారు. స్టాన్ ఫోర్డ్ యూనివర్శిటీలో చదువుకున్న ఉన్నత విద్యా వంతుడితో మంత్రి నారా లోకేశ్ తో ఆయనకు పోలికే లేదన్నారు. మంత్రి నారా లోకేశ్ ఎందుకు రాజీనామా చేయాలని వైసీపీనుద్దేశించి మంత్రి అనగాని ప్రశ్నించారు. విద్యా రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చినందుకా... రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులు తీసుకొస్తున్నందుకా..? అని నిలదీశారు. మెగా డీఎస్సీపై తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని మంత్రి అనగాని సత్యప్రసాద్ హితవు పలికారు.`తెలుగుజాతి గర్వించేలా అమరావతి నిర్మాణాన్ని సీఎం చంద్రబాబు చేపట్టారని మంత్రి సవిత తెలిపారు. సచివాలయం, హెచ్ ఓడీ టవర్లతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల నివాసాలు అద్భుతం నిర్మిస్తున్నారన్నారు. ఇప్పటికే మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల నివాసాలు పూర్తయ్యాయని, ఈ నెల 15 తేదీన జీఏడీకి అప్పగించనున్నారని తెలిపారు. 2028 నాటికి సచివాలయం, హైకోర్టు, అసెంబ్లీ తదితర ఐకానిక్ భవనాల నిర్మాణాలను పూర్తి చేయబోతున్నామన్నారు. రాజధాని పనుల్లో ముఖ్యమైన రోడ్ల నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. ప్రజలకు అన్ని సేవలు ఒకేచోట లభించేలా సచివాలయం, హెచ్ ఓడీ కార్యాలయాలను నిర్మిస్తున్నామన్నారు. గతంలో హైటెక్ సిటీ సైబరాబాద్ ను నిర్మించిన సీఎం చంద్రబాబునాయుడు అమరావతిని కూడా పూర్తి చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని మంత్రి సవిత కొనియాడారు. జగన్ ది విధ్వంసం... మాది అభివృద్ధి...ప్రపంచం మెచ్చేలా గ్రీన్ ఫీల్డ్ రాజధానిని సీఎం చంద్రబాబు నిర్మిస్తుండడం చూసి జగన్ ఓర్వలేకపోతున్నారని మంత్రి సవిత మండిపడ్డారు. జగన్ ది విధ్వంసం క్రెడిట్ అని , తమ ప్రభుత్వానికి అభివృద్ధి క్రెడిట్ అని అన్నారు. రప్పా రప్పా నరకడం, విధ్వంసం, దోపిడీ, అరాచకం ఇవి జగన్ క్రెడిట్ అని అన్నారు. ఆ క్రెడిట్ ను ఎవ్వరూ ఆశించరన్నారు. ప్రజలు ఛీ కొట్టడంతో ఇప్పుడు మావిగన్ అంటూ మరో డ్రామా ఆడుతున్నారన్నారు. మావిగన్ ఎక్కడుందో కూడా తెలియని అజ్ఞాని జగన్ అని విమర్శించారు. నిరసనల పేరుతో రాష్ట్రంలో జగన్, వైసీపీ నాయకులు విధ్వంసం సృష్టిస్తున్నారని

# సిఎం విజయ్ ఓ అసమర్థ నాయకుడు

- **కావేరీ జలాలపై దృష్టి మరల్చేందుకే ఉదయనిధి అరెస్ట్**
- **ఎక్స్ వేదికగా మండిపడ్డ మాజీ సిఎం స్టాలిన్**




చెన్నై,ఆగస్ట్4 : నటి త్రిషను ఉద్దేశిస్తూ డీఎంకే నేత ఉదయనిధి స్టాలిన్ పరోక్షంగా చేసిన వ్యాఖ్యలు తమిళనాట రాజకీయ దుమారం రేపాయి. ఇందుకు సంబంధించిన కేసులో ఆయన అరెస్టయి.. బెయిల్‌పై విడుదలయ్యారు. ఈ పరిణామాలపై ఉదయనిధి తండ్రి, డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ స్పందిస్తూ.. సీఎం విజయ్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. అహంకారం వినాశనానికి దారితీస్తుందని, అది నిరంతరం కొనసాగితే.. మరింత వేగంగా పతనమవుతారని దుయ్యబట్టారు. విజయ్.. ఓ అసమర్థ నాయకుడని మండిపడ్డారు. ఈ మేరకు మాజీ సీఎం తన ఎక్స్ ఖాతాలో సుదీర్ఘ పోస్ట్ పెట్టారు.‘కావేరీ నదీ జలాలు, మేకెదాటు ప్రాజెక్ట్ వ్యవహారంలో తమిళనాడు హక్కులను అణచివేసేందుకు కేంద్రం ప్రయత్నిస్తోంది. దాన్ని ఖండించేందుకు తంజావూరులో డీఎంకే ఆందోళన కార్యక్రమం చేపట్టింది. అందులో ఉదయనిధి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. ఈ విమర్శలకు బదులుచెప్పే ధైర్యం రాష్ట్ర ప్రభుత్వాన్ని లేదు. అందుకే వాటిపై దృష్టి మరల్చేందుకు ఉదయనిధిని అరెస్ట్ చేసింది. మన సీఎం విజయ్ కావేరీ నీటిని తీసుకురాలేరు. ఆయనో డమ్మీ సీఎం. ఇక, ఆయన మంత్రులు ఒక సినిమా (జననాయగన్‌ను ఉద్దేశిస్తూ)ను పట్టుకుని వేలాడుతున్నారు. రాష్ట్రంలో ఓ జోకర్ క్యాబినెట్ అధికారంలో ఉందని స్టాలిన్ విమర్శించారు. శాసనసభలో ప్రతిపక్ష నేత హోదాలో ఉన్న ఉదయనిధి పట్ల పోలీసులు దారుణంగా వ్యవహరించారు. ఇంటికొచ్చి అరెస్టు చేసి.. తంజావూరుకు తీసుకెళ్లారు. కోర్టు విచారణ సందర్భంగా ఉదయనిధిని కస్టడీలోకి తీసుకొనే ఉద్దేశం లేదని ప్రభుత్వం తరఫు న్యాయవాది తెలిపారు. మరి అలాంటప్పుడు ఆయనను తంజావూరుకు ఎందుకు తరలించారు? ఎందుకు అన్ని కేసులు పెట్టారు. కోర్టు ఆదేశాలు ప్రభుత్వానికి చెంపపెట్టని మాజీ సీఎం ఎద్దేవా చేశారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి.. తనను విమర్శిస్తున్న వారందరినీ విజయ్ అరెస్టు చేయిస్తున్నారని స్టాలిన్ దుయ్యబట్టారు. చెన్నైలోని మెరీనా బీచ్ వద్దకు ఆందోళనకారులను రానివ్వడం లేదని, నీట్ వ్యతిరేక ర్యాలీని కూడా అనుమతించట్లేదని ఆరోపించారు. శాసనసభ బడ్జెట్ సమావేశాలకు ముందు ఉదయనిధి అరెస్టు కుట్రపూరిత చర్యేనని స్టాలిన్ మండిపడ్డారు. అసెంబ్లీ సమావేశాలకు తమ నేతను దూరంగా ఉంచాలనే ఉద్దేశంతోనే ఉదయనిధిపై తప్పుడు కేసులు పెట్టించారని విమర్శించారు. తన కుమారుడు ఎవరిపైనా అభ్యంతరకర వ్యాఖ్యలు చేయలేదని, ఒకవేళ అలా చేసినట్లు నిరూపిస్తే తక్షణమే క్షమాపణలు చెబుతాడని స్టాలిన్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. సీఎం విజయ్ ఇకనైనా రీల్స్

# సమగ్ర అభివృద్ధికి విద్యనే కీలకం

- **విసిల సమావేశంలో గవర్నర్ శివప్రతాప్ శుక్లా**



హైదరాబాద్,ఆగస్ట్4 : సమగ్ర అభివృద్ధికి విద్యనే కీలకమని రాష్ట్ర గవర్నర్, తెలంగాణ యూని వర్సిటీల చాన్సలర్ శివ్ ప్రతాప్ శుక్లా అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని రాజభవన్‌లో రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల వీసీలతో గవర్నర్ ’ అకాడమిక్ సోషల్ రెస్పాన్సిబిలిటీ సమావేశం, నషా ముక్తే యువ వికసిత్ భారత్, మై భారత్ పోర్టల్, రెడ్ సోసైటీ తదితర అంశాల్లో విద్యార్థుల భాగస్వామ్యం, పేర్ల నమోదుపై నిర్వహించిన సమావేశంలో ఉన్నత విద్యను సమీక్ష చేసి మాట్లాడారు. యూనివర్సిటీలు కేవలం తరగతి గదులకే పరిమితం కాకుండా గ్రామీణ, వెనుకబడిన వర్గాలకు తమ సేవలను విస్తరించాలని సూచించారు. దేశంలో ఉన్న మానవ వనరుల ప్రయోజనాలను పూర్తిస్థాయిలో అందుకోవాలంటే యువతకు విజ్ఞానంతో పాటు జీవన నైపుణ్యాలు, నైతిక విలువలను అందించాల్సిన అవసరం ఉందన్నారు. దీనిలో భాగంగా ఎంజీయూ వీసీతోపాటు పలువురు వీసీలు మొదటి తరం విద్యార్థులలో ఆరోగ్య అవగాహన, హెచ్ఐవీ నివారణ, రక్తదానం, జీవన నైపుణ్యాల పెంపొందించడంలో రెడ్ రిబ్బన్ క్లబ్ లు కీలక పాత్ర పోషిస్తున్నాయ ప్రస్తావించారు. దీనిలో భాగంగా సమాజ శ్రేయస్సు కోసం ప్రత్యేక ఏఎస్ఆర్ కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేయాలని ప్రభుత్వం, పౌర సమాజంతో సంబంధాలను మరింత బలోపేతం చేస్తూ రాజ్ భవన్ తో సమన్వయంతో ముందుకు సాగాలని సమావేశంలో వీసీలు నిర్ణయించారు. ఃరాష్ట్రంలో అన్ని యూనివర్సిటీల వీసీలతో నిర్వహించిన సమావేశంలో మహాత్మాగాంధీ యూనివర్సిటీలో విద్యార్థులకు అందిస్తున్న నాణ్యమైన విద్య, మౌలిక వసతులు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు ఇతర అంశాలను వీసీ ప్రొ.ఖాజా అల్తాఫ్ హుస్సేన్ వివరించారు. దీనిలో భాగంగా ఉన్నత విద్యా రంగానికి విశేష సేవలు అందిస్తున్న సీనియర్ వైస్ చాన్సలర్లలో మహాత్మాగాంధీ యూనివర్సిటీ వీసీ ఖాజా అల్తాఫ్ హుస్సేన్‌కు గవర్నర్ పుష్పగుచ్చాలు అందచేసి ఘనంగా సన్మానించి అభినందించారు.

## తమిళనాట రాజకీయ రచ్చ..త్రిషపై పరోక్ష విమర్శలు

### ఉదయనిధి అరెస్ట్..కోర్టు ఆదేశాలతో విడుదల

చెన్నై,ఆగస్ట్4 : తమిళనాడులో సీఎం విజయ్, సినీ నటి త్రిషపై చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన కేసులో అరెస్టయిన ఉదయనిధి స్టాలిన్‌ను పోలీసులు విడుదల చేశారు. పోలీసులు ఉదయనిధి స్టాలిన్‌ను సెంగిపట్టి పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి సుమారు గంటన్నరపాటు విచారించిన అనంతరం విడుదల చేశారు.కావేరి జలాల అంశంపై జరిగిన సభలో ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు నటి త్రిషను ఉద్దేశించినవిగా విమర్శలు రావడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. అనంతరం ఆయనను చెన్నైలోని నివాసం నుంచి అదుపులోకి తీసుకున్నారు. ఈ చర్యను సవాల్ చేస్తూ డీఎంకే మద్రాస్ హైకోర్టును ఆశ్రయించగా, విచారణ అనంతరం ఉదయనిధిని విడుదల చేయాలని, తదుపరి విచారణ వరకు బలవంతపు చర్యలు తీసుకోవద్దని కోర్టు ఆదేశించింది. కావేరీ జలాల అంశం ప్రస్తుతం తమిళనాడులో హాట్‌టాపిక్‌గా మారింది. ఈ క్రమంలో తంజావూరులో జరిగిన నిరసన ప్రదర్శనలో నటి త్రిషను ఉద్దేశించి డీఎంకే నేత ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమయ్యాయి. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. ఉదయనిధిని అరెస్ట్ చేశారు. విచారణ నిమిత్తం ఆయనను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కావేరీ నదీ జలాల అంశంపై సోమవారం జరిగిన నిరసన ప్రదర్శనలో ఉదయనిధి మాట్లాడుతూ.. విజయ్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. డెల్టా రైతుల ప్రయోజనాలను కాపాడటంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఆయన ప్రసంగిస్తోన్న సమయంలో పలువురు కార్యకర్తలు త్రిష, త్రిష అంటూ నినాదాలు చేశారు. ఆ నినాదాల మధ్యనే తన ప్రసంగాన్ని కొనసాగించిన ఉదయనిధి పరోక్షంగా నటి ప్రస్తావన తెచ్చారు. ఆమె గురించి ద్వంద్వార్థం ధ్వనించేలా అనుచితంగా మాట్లాడారు. అయితే తాను చెప్పింది కావేరీ గురించేనని ఆయన వివరణ ఇచ్చారు. దీంతో ఉదయనిధి వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ‘ఇవి అసహ్యామైన వ్యాఖ్యలు. ఎవరిపైనా ఇలాంటి అవమానకరమైన వ్యాఖ్యలు చేయడం ఆమోదయోగ్యం కాదు. డీఎంకే దిగజారుతున్న రాజకీయ ప్రమాణాలకు ఈ మాటలు నిదర్శనం‘ అని టీవీకే నేతలు మండిపడ్డారు.

# (మొదటిపేజీ తరువాయి)

## నిరుద్యోగులతో సర్కార్ వ్యాపారం..

చేయబోమని హామీ ఇచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు దానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు.నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఉద్యోగాల నోటిఫికేషన్లలో కోతలు తెచ్చి రాష్ట్రంలో ఇప్పటివరకు కేవలం 13 వేల ఉద్యోగాలను మాత్రమే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని తెలిపారు. ఒకవైపు తెలంగాణ డీజీపీ రాష్ట్రంలో ఏకంగా 19 వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పారని గుర్తుచేశారు. అన్ని ఖాళీలు ఉన్నప్పటికీ కేవలం 7 వేల పోలీస్ ఉద్యోగాలకే నోటిఫికేషన్ ఇవ్వడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు.

## ప్రతి గింజకూ లెక్క చెప్పాల్సిందే

ప్రభుత్వ ధాన్యం అక్రమ మళ్లింపులపై విచారణ కొనసాగించాలని , మోసాలకు పాల్పడే మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతోపాటు పదేపదే డిఫాల్ట్ చేస్తున్న మిల్లర్లపై బ్లాక్‌లిస్టింగ్ సహా కఠిన పరిపాలనాపరమైన చర్యలు తీసుకొంటామని అధికారులు తెలిపారు. భవిష్యత్తులో పరిస్థితులు పునరావృతం కాకుండా సీఎంఆర్ నియంత్రణ ఉత్తర్వులను సవరించేందుకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందని మంత్రి తెలిపారు. ఒప్పంద నిబంధనలను కఠినతరం చేయడం, డిఫాల్ట్‌లపై శిక్షలు, అమలు వ్యవస్థను సమర్థంగా రూపొందించడం వంటి అంశాలను కొత్త విధానంలో చేర్చాలని ఆదేశించారు. సీఎంఆర్ డిఫాల్టర్లను ముందుగానే గుర్తించేందుకు 'ఎర్లీ వార్నింగ్ సిస్టమ్'ను అమలు చేయాలని సూచించారు.

## అగమ్య గోచరంగా ప్రభుత్వాసుపత్రులు

దీంతో ఒకవైపు వైద్యులు, వైద్య సిబ్బంది సమస్యలు పరిష్కారం కాక ఇబ్బందులు పడుతున్నా రని తెలిపారు. మరోవైపు కాంగ్రెస్ పాలనలో ప్రజలు సరైన వైద్య సేవలు అందక అనేక అవస్థ లు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య సిబ్బంది వేతనాలు, సర్వీస్ సమస్యలు సహా ఇతర సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతోఏఖని డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్‌గా మార్చి ప్రభుత్వంలో విలీనం చేయాలని తమ హయాంలో నిర్ణయించామని ప్రస్తావిం చారు. దాదాపు మూడేళ్లు గడుస్తున్నా సర్వీసు నిబంధనలు రూపొందించక పోవడం, లక్ష్యం కార్యరూపం దాల్చకపోవడం దురదృష్టకరమని హరీశ్‌రావు అన్నారు. దీంతో వైద్యులు, వైద్య సిబ్బంది తీవ్ర నిరాశకు గురవుతున్నారని చెప్పుకొచ్చారు. ఇదే విషయమై ఉద్యోగులు ప్రభుత్వా నికి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా లాభం లేకుండా పోతుందని తెలిపారు. రో÷–లడెక్కి నిరసనలు తెలియచేస్తున్నా పట్టించుకోకపోవడం దుర్మార్గమని అన్నారు. వైద్యులు, వైద్య సిబ్బంది సమస్యలతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఇకనైనా నిర్లక్ష్యాన్ని వీడాలని డిమాండ్ చేశారు. వెంటనే డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్‌కు సంబంధించి వెంటనే కమిటీ వేసి సర్వీస్ నిబంధనలు, మార్గదర్శకాలు రూపొందించాలని, తక్షణమే పూర్తిస్థాయి అధికారిని నియమించాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## మత్స్యకారులకు ఇన్సూరెన్స్ సౌకర్యం

కీలక సమావేశం నిర్వహించారు. మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు, ప్రమోటర్లతో చర్చలు జరిపారు. 26 వేల చెరువులు, 100 రిజర్వాయర్లలో చేపల పెంపకంపై ప్రత్యేకంగా దృష్టిసారిం చనున్నారు. మధ్యాహ్న భోజనంలో చేపలను చేర్చే ప్రతిపా దన పరిశీలనలో ఉందన్నారు. సభ్యత్వ వివాదాల పరిష్కారానికి చర్యలు తీసుకుంటు న్నామని చెప్పారు. కోహెడ ఇంటిగ్రేటెడ్ ఫిష్ మార్కె ట్ నిర్మాణం కొనసాగుతోందన్నారు. ఆన్‌లైన్‌లో చేపల విక్రయాలకు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ దోహ దం చేస్తుందనిప్పుకొచ్చారు. రూ.1.34 కోట్ల ఇన్సూరెన్స్ లకెయిమ్‌లను ప్రభుత్వం క్లియర్ చేసిందన్నారు.మత్స్యసహకారసంఘాలఅధ్యక్షుల ప్రోటోకాల్ అంశంపై ప్రభుత్వంతో చర్చిస్తామ న్నారు. మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం పూర్తి ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి పేర్కొన్నారు.

## అభ్యంతరకర పోస్టులు పెడితే ఫిర్యాదు చేయడం తప్పా

వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. భారత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థపై సోషల్ మీడియా సంస్థలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ మద్దతుతో ఉన్న టీవీకే ప్రభుత్వంలో... సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ప్రతిపక్ష నేతను అరెస్ట్ చేశారని తెలిపారు. మరి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇక్కడ కేసులు నమోదు చేసిన అధికారులను శిక్షిస్తోందని అన్నారు. రేపు రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కూడా ఇలానే వదిలేస్తారా..? అని ప్రశ్నించారు. సింగరేణికి మూడు కోల్ బ్లాక్‌లు కేటాయించామని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. మణుగూరు బ్లాక్‌ను సింగరేణికి కేటాయించామని ప్రకటించారు. వేలంలో పాల్గొనేందుకు అనేకమంది ముందుకొచ్చారు కానీ.. సింగరేణి కష్టాలను దృష్టిలో ఉంచుకునే కేటాయించినట్లు వివరించారు. నైనీ, తాడిచర్ల బ్లాక్–2, మణుగూరు బ్లాక్‌లను.. సింగరేణికి కేటాయించడం మం చి పరిణామమని పేర్కొన్నారు. కొత్త బ్లాక్‌ల కేటాయింపుతో సింగరేణికి కొత్త ఆశలు వస్తాయని తెలిపారు. గతంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ సింగరేణిని దోచుకున్నాయని కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు.

## ప్రభుత్వ కార్యాలయాలకు టీ-ఫైబర్ ద్వారా ఇంటర్నెట్

ఏకీకృత డిజిటల్ నెట్‌వర్క్ ఏర్పాటు లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ విభాగాలు వినియోగిస్తున్న టీ–స్వాన్ నెట్‌వర్క్‌ను వచ్చే నెల రోజుల్లో పూర్తిగా టీ–÷బైర్‌కు బదిలీ చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన గడువు విధించారు. ఈ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని రూపుదిద్దుకుంటున్న ఫ్యూచర్ సిటీకి అత్యాధునిక టీ–÷బైర్ కనెక్టివిటీ కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని శ్రీధర్ బాబు ఆదేశించారు. అలాగే ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'ఇంటింటికీ ఇంటర్నెట్' కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేసి గ్రామీణ ప్రాంతాల వరకు నాణ్యమైన బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. గడువులోగా లక్ష్యాలను పూర్తి చేసి తెలంగాణను దేశంలోనే అత్యుత్తమ డిజిటల్ కనెక్టివిటీ కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నారు. ఇందుకు అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని మంత్రి శ్రీధర్ బాబు సూచించారు.

## సౌర విద్యుత్ కనెక్షన్లకు ప్రాధాన్యం

- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

అమరావతి,ఆగస్ట్4 : సౌర విద్యుత్ ద్వారా లక్షలాది కనెక్షన్ల లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. రైతులకు పెద్ద ఎత్తున వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇస్తున్నామని చెప్పారు. భారీగా రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్టులకు ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు. విద్యుత్ రంగంపై ప్రభుత్వం ఇప్పటికే శ్వేతపత్రం విడుదల చేసిందని మంత్రి అన్నారు. పవర్ సెక్టార్‌పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో పూర్తి వివరాలు ప్రజలకు తెలియజేశామన్నారు. వైసీపీ హయాంలో విద్యుత్ వ్యవస్థ నిర్వీర్యం చేశారని విమర్శించారు. అధిక ధరలకు విద్యుత్ కొనుగోలు వల్ల నష్టాలు జరిగాయన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక విద్యుత్ రంగాన్ని గాడిలో పెట్టామని తెలిపారు. గత ఏడాది కొంతమేర విద్యుత్ ఛార్జీలు తగ్గించామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్త సబ్‌స్టేషన్ల ఏర్పాటు కొనసాగుతోందని వెల్లడించారు. ట్రాన్స్‌మిషన్ లైన్ల విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని అన్నారు. గ్రీవెన్స్ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజల నుంచి వినతులు వచ్చాయని.. రెవెన్యూ, భూ, విద్యుత్, పెన్షన్ సమస్యలపై వినతులను స్వీకరించామన్నారు. జిల్లా కలెక్టర్లు, అధికారులు, ఎస్పీలతో సమన్వయం చేసి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. అందిన అర్జీలన్నింటినీ త్వరితగతిన పరిష్కరిస్తామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ హామీ ఇచ్చారు.

## ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బోల్తా

- 12మంది ప్రయాణికులకు గాయాలు

ఏలూరు,ఆగస్ట్4 : ఉంగుటూరు మండలం తేలప్రోలు వద్ద జాతీయ రహదారిపై మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. చెన్నై నుంచి విశాఖపట్నం వైపు సుమారు 25 మందికి పైగా ప్రయాణికులతో వెళు న్న ఓ ప్రైవేటు ట్రావెల్స్ బస్సు తేలప్రోలు సమీపానికి చేరుకోగానే అదుపుతప్పి రోడ్డుకు మధ్యలో ఉన్న డివైడర్‌ను ఢీకొట్టి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో సుమారు 12 మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలు కాగా, మరికొందరికి స్వల్పగాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం అంబులెన్సుల్లో సమీప ఆస్పత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సు వెనుక నుంచి వస్తున్న ఓ ఆయిల్ ట్యాంకర్ బస్సును ఢీకొట్టింది. ఈ ఘటనలో లారీ డ్రైవర్ కాళ్లకు తీవ్ర గాయాలు కావడంతో అతడిని కూడా చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. ఆయిల్ ట్యాంకర్‌లో సుమారు 400 లీటర్ల డీజిల్ ఉంది. ఈ డీజిల్ ట్యాంక్‌కి షార్ట్ సర్క్యూట్ అయ్యి ఉంటే ప్రమాద స్థాయి తీవ్రంగా ఉండేది. సమాచారం అందుకున్న గన్నవరం డీఎస్పీ ధర్మేంద్ర, హనుమాన్ జంక్షన్, ఆత్కూరు పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

# విద్యారంగ సమస్యలపై దశలవారి పోరాటం

- 7న నల్ల బ్యాడ్జీలతో భోజన విరామ సమయంలో నిరసనలు
- 12, 13 తేదీల్లో మండల కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు
- ఉపాధ్యాయ సంఘాల జెఏసి వెల్లడి

హైదరాబాద్, ఆగస్టు 04 : ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యల పరిష్కారానికి దశలవారీ పోరాటం నిర్వహిం చాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నిర్ణయిం చింది. టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో యూఎస్ పీసీ మంగళవారం మీడియా సమా వేశం నిర్వహించింది. ఉపాధ్యాయ నాయకులు మాట్లాడుతూ.. ఉపాధ్యాయ సమస్యలన్నీ విద్యారంగ సమస్యలే నని, వాటి పరిష్కారం పట్ల రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ అధికా రులు నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. విద్యాశాఖ అధికారుల వైఖరి వల్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు క్రమంగా మూ త పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. డిమాండ్ల పరిష్కా రానికి దశలవారీ పోరాటాలు నిర్వహించాలని యూఎస్ పీసీ నిర్ణయించింది. ఆగస్టు 7న నల్ల బ్యాడ్జీలతో పాఠశాలల్లో భోజన విరామ సమయంలో నిరసనలు, పీఆర్‌సీ ప్రకటించేదాకా ప్రతిరోజూ నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు కావాలని యూఎస్‌పీసీ పిలుపునిచ్చింది. ఆగస్టు 12, 13 తేదీల్లో మండల కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు, తహసీల్దార్లకు మెమోరాండం, 19న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు, 29న హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి మహాధర్నా నిర్వహించాలని నిర్ణయించారు. అప్పటికీ ప్రభుత్వం స్పందించకుంటే సెప్టెంబర్‌లో అసెంబ్లీ సమావేశాల సందర్భంగా వేలాది మంది ఉపాధ్యాయులతో చలో అసెంబ్లీ నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. అన్ని సంఘాలు ఐక్య పోరాటాలకు కలిసి రావాలని, ఉపా ధ్యాయులు అందరూ సంఘాలకు అతీతంగా సమ స్యల పరిష్కారం కోసం ఈ పోరాటంలో పాల్గొనాలని పిలుపుని చ్చారు. విద్యా రంగానికి 15శాతం నిధుల కేటాయింపు హా మీని విస్మరించారని, నాణ్యమైన విద్య పేరుతో పాఠశాలల కుదింపునకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని విమర్శించారు. పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభిస్తున్నామని ఘనంగా ప్రకటించినప్పటికీ కేవలం యూకేజీ కే పరిమితం చేశారని, ప్రీ ప్రైమరీ తరగతులను మధ్యాహ్నం 12 గంటల వరకే నడపాలి. కానీ ప్రైవేటు పాఠశా లల్లో సాయంత్రం 4 వరకు ప్రీప్రైమరీ తరగతులు నడుస్తున్నా యని, ప్రభుత్వ పాఠశాలలకు పంపితే మధ్యాహ్నం 12 తర్వాత తమ పిల్ల లను ఎవరు చూసుకుంటారని తల్లిదండ్రులు ప్రశ్నిస్తు న్నా రని వారు వాపోయారు. ప్రాథమిక విద్యకు అవరోధంగా ఉన్న జీవో 25ను సవరించాలని కోరుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని, ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఇద్దరు టీచర్లు, 50 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో తరగతికి ఒక టీచర్‌ను నియ మించాలని డిమాండ్ చేశారు. నూతన జిల్లాలకు డీఈవో, రెవె న్యూ డివిజన్ కు ఒక డిప్యూటీ ఈవో, అన్ని మండలాలకు ఎంఈ వో పోస్టులు మంజూరు చేయాలని, పీవో 2018 కి అనుగుణంగా సర్వీసు నిబం ధనలు రూపొందించి పర్యవేక్షణ అధికారుల పోస్టు లు భర్తీ చేయాలని కోరుతున్నా పట్టించుకోవడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆగస్టు 15 లోగా బదిలీలు, పదో న్నతుల పక్రియ చేపట్టాలని, టెట్ లో సర్వీసు వెయిటేజీ ఇవ్వాలని, స్పెషల్ టెట్‌నుస్జబెక్టు వారీపేపర్లతో నిర్వహిం చాలని, సీపీఎస్ రద్దు చేయా లని, మెమో 57 ప్రకారం 2003 డీఎస్సీ టీచర్లకు పాత పెన్షన్ వర్తింపజేయాలని, విద్యాశాఖలో బీసీ, గిరిజన గురుకులాల టైంటే బుల్ మార్చాలని, మోడల్, ఎయిడెడ్ స్కూళ్లను విద్యాశాఖలో విలీ నం చేయాలని కోరారు. కేజీబీవీ, యూఆర్ఎస్, సమగ్ర శిక్షా అభి యాన్‌కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయాల ని,జీవో317బాధితులకు న్యాయం చేయాలని, జీవో190 అమలు చేయాలని, 5 వాయిదాల కరువు భత్యం (ఆం), పీఆర్‌సీ వెం టనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లు లను ప్రతినెలా రూ. 2000 కోట్ల చొప్పున విడుదల చేయాలని, హెల్త్ కార్డులు పూర్తిస్థాయిలోఅమలుకుచొరవతీసుకోవాలని సూచించారు.

కార్యక్రమంలో చావ రవి, ఏ వెంకట్(టీఎస్ యూటీఎఫ్), సీహెచ్ అనిల్ కుమార్, ఎన్ తిరుపతి(టీపీటీఎఫ్), ఎం సోమయ్య, టీ లింగారెడ్డి(డీటీఎఫ్), కొమ్ము రమేష్ (బీటీ ఎఫ్), మేడి చరణ్ దాస్ (ఎస్సీ, ఎస్టీ టీఎఫ్), ఎస్ హరికి షన్ (టీటీఏ), బీ కొండయ్య (ఎంఎస్‌టీఎఫ్), వై విజయ కుమార్, రవీందర్ (ఎస్సీ, ఎస్టీ యూఎస్) పాల్గొన్నారు.

## అంబులెన్స్ సిబ్బంది దాష్టీకం

- మృతదేహాన్ని మార్గమధ్యలో అడ్డుకున్న వైనం
- కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో వెలుగులోకి ఘటన




మంచిర్యాల,ఆగస్ట్4 : కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న వేళ.. మృతదే హం తరలింపుపై అంబులెన్స్ సిబ్బంది వ్యవహరించిన తీరు తీవ్ర వివాదానికి దారితీ సింది. ఇంటికి తీసుకెళ్తున్న మృతదేహాన్ని మార్గమధ్యలో అడ్డగిం చి, తిరిగి ఆస్పత్రికి తీసుకువచ్చి, తమ అంబులెన్స్ లోనే వెళ్లాలని పట్టుబట్టడం చర్చనీయాంశమైంది. మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరిగిన ఈ ఘటన బాధితుల ఫిర్యాదుతో వెలుగులోకి వచ్చింది. బాధితుల కథనం ప్రకారం.. పట్టణంలోని పి.ఆర్. శంకరయ్య అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్న వెలగపూడి నాగభూషణం (65) సోమవారం రాత్రి సుమారు 10.30 గంటలకు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో స్థానికంగా తమకు తెలిసిన అంబులెన్స్‌లో ఆయనను పట్ట ణంలోని వసుధ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు గా నిర్ధారించారు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. శవపరీక్షల అనంతరం మృతదేహాన్ని అప్పగిం చడంతో కుటుంబ సభ్యులు అంబులెన్స్‌లో తీసుకె ళ్తుండగా.. ఆస్ప త్రి వద్ద ఉండే అంబులెన్స్ సిబ్బంది ఆ వాహనాన్ని అడ్డుకున్నారు.మేం లైన్‌లో ఉన్నాం.. మా అంబులెన్స్‌లోనే డెడ్ బాడీని తీసుకెళ్లాలని తమతో వాగ్వాదానికి దిగారని మృతుని కుటుంబసభ్యులు తెలిపారు. అప్పటికే బయటకు వెళ్లిన తమ వాహనాన్ని బలవం తంగా తిరిగి ఆస్పత్రికి రప్పించారని.. అక్కడి నుంచి తమ అంబులెన్స్‌లో మృతదేహాన్ని తరలించారని పేర్కొన్నారు. ఆ సమయంలో ఇక్కడ అంబులెన్స్ పాయింట్ మాది.. ఇక్కడ మేమే సీనియర్లం.. మేం చెప్పిందే నడవాలి. మా తర్వాతే మీరు అంటూ బెదిరింపులకు పాల్పడ్డారని బాధిత కుటుంబసభ్యులు ఆరోపిం చారు. ఇటువంటి సున్నితమైన సమయంలో ఇలా జరగడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## నగరంలో పెద్ద ఎత్తున కల్తీ మసాలాల తయారీ



- నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్ వెల్లడి

హైదరాబాద్, ఆగస్టు 04 : ఆహార కల్తీకి పాల్పడుతున్న వారిపై ఉక్కు పాదం మోపుతున్న హెచ్ -ఫాస్ట్ అధి కారులు భారీ ఆపరేషన్ నిర్వహించి పెద్ద ఎత్తున మసాలా దినుసులు స్వాధీనం చేసుకున్నారు. నగరంలో పలు చోట్ల తనిఖీలు చేపట్టి 25 టన్నుల కల్తీ మసాలా దినుసులు స్వాధీనం చేసుకున్నట్టు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తెలిపారు. 13 మసాలా వ్యాపార సంస్థల్లో సోదాలు నిర్వహించి.. 25.3 టన్నుల కల్తీ మసాలా దినుసులు, 89.15 టన్నుల ముడిపదార్థాలను స్వాధీనం చేసుకు న్నట్టు చెప్పారు. 3 క్రిమినల్ కేసుల్లో ముగ్గురు నిందితులను అరెస్టు చేసి నట్టు చెప్పారు. సింథటిక్ రంగులు, క్లాత్ డైలు, టాల్కమ్ పౌడర్లు, ఇం డస్ట్రియల్ కలర్స్, రైస్ బ్రాన్ ఆయిల్ నకిలీ మసాలాల్లో వినియోగించినట్టు గుర్తించామన్నారు. కల్తీ మసాలాల వల్ల ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదముందని హెచ్చరించారు. కల్తీ ఆహార పదార్థాల కేసులపై త్వరలో ప్రత్యేక సిట్ ఏర్పాటు చేస్తామని సజ్జనార్ తెలిపారు. ఈ మేరకు హైదరాబాద్ కల్తీ మసాలా తయారీముఠా కేసులో హైదరాబాద్ పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ కేసులో సిట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని హైదరాబాద్ సీపీ సజ్జనార్ ప్రకటించారు. ప్రమాదకర రసాయనాలతో టన్నుల మసాలా దినుసులను తెలుగు రాష్ట్రాలకు ఈ ముఠా సరఫరా చేస్తోందని తెలిపారు. సిట్ ఏర్పాటు చేసి సమగ్ర దర్యాప్తు చేస్తామని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో కల్తీ మసాలాల తయారీ కేంద్రాలపై హెచ్ -ఫాస్ట్ మెరుపు దాడులు చేసిందని సీపీ పేర్కొన్నారు. 13 మసాలా వ్యాపార సంస్థల్లో తనిఖీలు నిర్వహిం చామని తెలిపారు. ప్రజల సమాచారం ఆధారంగా ప్రత్యేక డ్రైవ్ చేపట్టామని చెప్పుకొచ్చారు. 25 టన్నులకుపైగా కల్తీ మసాలాలు స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. కల్తీ మసాలాల కేసుల్లో ముగ్గురిని అరెస్ట్ చేశామని అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి, బాలాపూర్ పోలీస్ స్టేషన్లలో మూడు కేసులు నమోదు అయ్యాయని వెల్లడించారు. వాము, జీలకర్ర, లవంగం, షాజీరా, ఆవాలు సహా పలు మసాలాల్లో కల్తీ చేసినట్లు గుర్తించామని తెలిపారు. ఫ్యాబ్రిక్ డైలు, సింథటిక్ కలర్స్‌తో మసాలాలు తయారీ చేస్తున్నారని సీపీ సజ్జనార్ తెలిపారు. టాల్కమ్ పౌడర్, ఇండస్ట్రియల్ డైలు, రైస్ బ్రాన్ ఆయిల్ వినియోగిస్తున్నట్లు గుర్తించామని చెప్పారు. మసాలాలకు మెరుపు కోసం హానికర రసాయనాలను వినియోగిస్తున్నారని తెలిపారు. రంగులు వేసి నాణ్యమైన మసాలాల మాదిరిగా విక్రయిస్తున్నారని చెప్పుకొచ్చారు. 89 టన్నులకుపైగా ముడి పదార్థాలు స్వాధీనం చేసు కున్నామని తెలిపారు. ఆహార భద్రత చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కల్తీ మసాలాల నమూనాలను ల్యాబ్ పరీక్షలకు పంపామని వెల్లడించారు. కల్తీ ఆహారం వల్ల కాలేయం, మూత్రపిండాలకు ముప్పు పొంచి ఉందని సీపీ సజ్జనార్ హెచ్చరించారు. ఈ మసాలాలతో క్యాన్సర్, అలర్జీలు, జీర్ణ సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. ఊ– ఈం÷ ఏర్పడిన 140 రోజుల్లో 659 ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించామని అన్నారు. 202 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి, 246 టన్నుల కల్తీ ఆహారాన్ని స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. ప్రజలు అనుమానాస్పద ఆహారంపై వెంటనే తమకు ఫిర్యాదు చేయాలని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.

## పార్లమెంట్‌లో ముఖం చాటేస్తున్న మోడీ

- అయోధ్ విరాళాలపై ప్రకటన చేయాల్సిందే
- కాంగ్రెస్ ఎంపి మల్లు రవి తీవ్ర విమర్శలు



న్యూఢిల్లీ,ఆగస్ట్4 : అయోధ్య రామమందిరం విరాళాల చోరీపై సభలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రకటన చేయాలని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి డిమాండ్ చేశారు. అయోధ్య రామ మందిరానికి భక్తులు ఇచ్చిన విరాళాలు దుర్వినియోగ మయ్యాయని తెలిపారు. వీటిపై సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. మంగళవారం ఢిల్లీలో మల్లు రవి మీడియాతో మాట్లాడారు. ప్రజా సమస్యలపై చర్చించే వేదిక పార్లమెంట్ అని చెప్పుకొచ్చారు. ఒక్కరోజు కూడా పార్లమెంట్ పని చేయకుండా వాయిదాలు ఎందుకు వేస్తున్నారని ప్రశ్నించారు. పార్లమెంట్ మోదీ ప్రభు త్వానికి ఒక ఆటస్థలంగా మారిందని ధ్వజమెత్తారు. సభలో ఏ మాత్రం చర్చలేకుండా బిల్లులు ఆమోదించు కుంటున్నారని మల్లు రవి ఆగ్రహించారు. పార్లమెంట్ నడవకపోగా వేల కోట్ల రూపాయల ప్రజాధనం వృథా అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు రాజీనామా చేసిన నియోజకవర్గంలో కమలం పార్టీ అభ్యర్థి ఓడిపోయారని ఎద్దేవా చేశారు. ప్రధాని, కేంద్ర హోంమంత్రి, ప్రభుత్వం బాధ్యతగా వ్యవహ రించక పోవడంతోనే బీజేపీకి వ్యతిరేకత వచ్చిందని తెలిపారు. మూడు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరిగితే బీజేపీ ఒక చోట మాత్రమే గెలిచిందని మల్లు రవి అన్నారు. బీజేపీ త్వరలో భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని శాంతియు తంగా ఆందోళన చేసిన విద్యార్థులపై పెలెలెట్ గన్స్ ప్రయోగించారని మండిపడ్డారు. ఈ విషయంపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా సభలో వివరణ ఇవ్వాలని మల్లు రవి డిమాండ్ చేశారు.

## కాళోజీ వర్సిటీలో కన్వీనర్ కోటా మెడికల్ సీట్లు



- వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తుకు నేడు అవకాశం

వరంగల్,ఆగస్ట్4:తెలంగాణలోని ప్రభుత్వ, ప్రైవేట్ మెడికల్, డెంటల్ కళాశాలల్లో 2026–27 విద్యా సంవ త్సరానికి ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో కాంపిటెంట్ అథారిటీ కోటా (కన్వీనర్ కోటా) సీట్లలో ప్రవేశాల కోసం కాళోజీ నారాయణరావు హెల్త్ యూని వర్సిటీ నోటి ఫికే షన్ విడుదల చేసింది. క్వాలిఫై అయిన విద్యార్థులు ఆగస్టు 5 ఉదయం 6గంటల నుంచి ఆగస్టు 12 సాయ ంత్రం 6 గంటల వర కు వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని యూనివర్సిటీ సూచిం చిం ది. సీట్ల మ్యాట్రిక్స్‌ను వెబ్ ఆప్షన్లకు ముందు ప్రత్యేకంగా ప్రకటిస్తా మని పేర్కొంది. అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకునే ముందు ప్రాస్పెక్టస్‌ను పూర్తిగా చదివి, అర్హతలు, రిజర్వే షన్లు, అవసరమైన ధ్రువపత్రాలు,నిబంధనలను పరిశీలించి మాత్రమే దరఖాస్తు చేసుకో వాలనివిశ్వవిద్యాలయం సూచించింది.పూర్తి వివ రాలు, సమాచారం కోసం వెబ్ సైట్‌ను ఎప్పటికప్పుడు పరిశీలిం చాలని కోరింది. ఆన్ లైన్ దరఖాస్తుతో పాటు అన్ని సర్టిఫికెట్లను తప్పకు ండా అప్‌లోడ్ చేయాలి. నమోదు పక్రియ ఒక్కసారి మాత్రమే ఉంటుంది. ప్రతి రౌండ్ కౌన్సెలింగ్‌కు మళ్లీ సర్టిఫికెట్లు అప్‌లోడ్ చేయాల్సిన అవసరం లేదు. సర్టిఫికెట్ల పరిశీ లన అనంతరం తాత్కాలిక మెరిట్ జాబితా విడుదల చేస్తారు. అనంతరం వెబ్ ఆప్షన్లు, కౌన్సెలింగ్ షెడ్యూల్, సీట్ల మ్యాట్రిక్స్‌ను వెబ్‌సైట్‌లో ప్రకటిస్తారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చేటప్పుడు కళాశాలల ప్రాధాన్యత క్రమాన్ని జాగ్రత్తగా ఎంపిక చేసుకోవాలని విశ్వవిద్యాలయం సూచించింది.

బలగం TV BALAGAM

balagamtv100@gmail.com

# అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్

- 2028లో అమరావతి ఫేజ్ -1 ప్రారంభిస్తాం
- వివిధ రంగాల్లో పెట్టుబడులకు పారిశ్రామికవేత్తల ఆసక్తి
- ఏపీ ఇరిగేషన్ ప్రాజెక్టుకు పోలవరం లైఫ్ లైన్
- ఈ రెండేళ్లలో ఏపీని తాను ఎంతో అభివృద్ధి చేశా
- కేంద్ర సహకారంతో ఏపిని ముందు నిలబెడుతున్నాం
- ఏపీ వన్ అనే యాప్‌ను కూడా సిద్ధం చేస్తున్నాం
- వైసిపి వదిలేసిన ఉత్తరాంధ్రలో అభివృద్ధి చేసి చూపుతున్నాం
- గొడ్డలి పార్టీకి నేరాలు తప్ప అభివృద్ధి గురించి పట్టదు
- మీడియాతో సిఎం చంద్రబాబు

అమరావతి,ఆగస్ట్4 : అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టు అని ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోమారు వ్యాఖ్యానించారు. అమరావతి ల్యాండ్స్‌ను మానిటైజ్ చేస్తామని స్పష్టం చేశారు. మంగళవారం ఏపీ ఆర్థిక పరిస్థితిపై సీఎం శ్వేతపత్రం విడుదల చేసిన అనంతరం ముఖ్యమంత్రి ప్రసంగించారు. అమరావతిలో వివిధ రంగాల్లో పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టడానికి వస్తున్నారని పేర్కొన్నారు. క్వాంటం వ్యాలీ గత డిసెంబర్‌లో ప్రారంభించామని వెల్లడించారు. 2028 లో అమరావతి ఫేజ్ -1 ప్రారంభిస్తామని చెప్పుకొచ్చారు. పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ఏపీకి లైఫ్ లైన్ అని ఉద్ఘాటించారు.లీడర్ షిప్ అనేది ప్రతి పార్టీలో అవసరమని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. లీడర్ బావుంటేనే అభివృద్ధి జరుగుతుందని.. బాగోపోతే విధ్వంసం జరుగుతుందని తెలిపారు. ఈ రెండేళ్లలో ఏపీని తాను ఎంతో అభివృద్ధి చేశానని వెల్లడించారు.ఎన్నడూ లేనంతగా తాను కష్టపడుతున్నానని చెప్పుకొచ్చారు. వెంటిలేటర్‌పై ఉండే ఆర్థిక వ్యవస్థను కేంద్రం సాయంతో బతికించుకోగలిగామని ఉద్ఘాటించారు. ప్రజలు 2024లో ఇచ్చిన విజ్ డమ్ ఆంధ్రప్రదేశ్‌కు బ్రహ్మాస్త్రంగా మారిందని తెలిపారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ కూడా ఏపీ అభివృద్ధికి అన్నివిధాలా సహకరించారని.. ప్రజలు కూడా రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని కోరారు.హెచ్‌ఆర్ వ్యయం నేటికి 98 శాతం అయిందని వివరించారు. వివిధ రాష్ట్రాల్లోని గణాంకాల గురించి అధికారులకు సీఎం వివరించారు. అమరావతి ఎకనామిక్ రీజియన్‌లో రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని అంచనా వేస్తున్నామని తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాలను తాను అభివృద్ధి చేశానని పేర్కొన్నారు. సూర్యలంక గోవాకంటే మంచి టూరిజం ప్రాంతంగా మారుతుందని సీఎం చంద్రబాబు వివరించారు. ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు వచ్చినట్లే.. రాయలసీమ రాయల్‌గా మారుతుందని ఆకాంక్షించారు. ఇండియా ఎమర్జింగ్ నాలెడ్జ్ , సిమెంట్, స్టీల్, స్పేస్ సిటీ, డ్రోన్‌ల వంటి వాటిపై దృష్టిపెట్టామని వెల్లడించారు. స్వర్ణగిరి అశోకాకు 4వ రాజధానిగా పనిచేసిందని తెలిపారు. ఇప్పుడు జొన్నగిరిని స్వర్ణగిరిగా మార్చామని తెలిపారు. గ్లోబల్ హార్టీ కల్చర్ హబ్‌ను త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పుకొచ్చారు. దీనికోసం ప్రభుత్వ - ప్రైవేటు సపోర్టుతో లక్ష కోట్లకోసం ప్లాన్ చేస్తున్నామని పేర్కొన్నారు. మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ కాకుండా.. ఏపీ వన్ అనే యాప్‌ను కూడా సిద్ధం చేస్తున్నామని స్పష్టం చేశారు. ఈరోజు రాష్ట్రంలో నీటి శాతాన్ని మానిటర్ చేస్తున్నామని చెప్పుకొచ్చారు. పీపీపీ ఒక రియాలిటీ అని.. 390 ప్రాజెక్టులను పీపీపీ కింద కొనసాగిస్తున్నామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఇక్కడ పీపీపీ వద్దంటారని... భోగాపురం విమానాశ్రయం మాత్రం తమది అని వైసీపీ నేతలు చెబుతారన్నారు. భోగాపురం పీపీపీలో నిర్మించలేదా..? అని ప్రశ్నించారు. స్వయం బ్రాండ్ ద్వారా 60 అవుట్ సోర్సింగ్ ఏజెన్సీల ద్వారా దీనిని ముందుకు తీసుకెళ్తున్నామని వెల్లడించారు. ఏపీలో ఎస్‌హెచ్ జీ డిజిటలైజేషన్ పూర్తి అయిపోయిందని తెలిపారు. భారతదేశానికి అనేక సమస్యలు ఉన్నాయన్నారు. జేగురుపాడు ప్రాజెక్టు లీజు పూర్తి అవడంతో ప్రభుత్వానికి తిరిగి ఇచ్చేశారని తెలిపారు. నెల్లూరు, తిరుపతి గో÷-డలెన్ క్వార్డ్రలేటర్ విధానంలో పీపీపీ మోడ్‌లో అభివృద్ధి చేశామని వెల్లడించారు. భోగాపురం విమానాశ్రయం నుంచి హైదరాబాద్, చిత్తూరు, చెన్నై కనెక్టింగ్ సాధ్యమవుతుందని చెప్పుకొచ్చారు. పీ3 దేశానికి సంపద తెచ్చిందని.. ఇప్పుడు తాము పీ4 అమలు చేస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. పీ4 కింద 2లక్షల 40వేల మందికి హ్యాండ్ హోల్డింగ్ ఇస్తున్నామని చెప్పుకొచ్చారు. ఇది గేమ్‌ఛేంజర్ అవుతుందని తెలిపారు. తద్వారా హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ సాకారమవుతుందని ఉద్ఘాటించారు. వేల్ఫేర్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఇచ్చి వారికి ఎంపవర్‌మెంట్‌కు ఉపయోగిస్తున్నామని వివరించారు. వారి పిల్లలను ఉన్నత చదువులతో పాటు పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. బీసీలకు 118లక్షల లబ్ధిదారులకు న్యాయం చేశామని స్పష్టం చేశారు. లిక్కర్ షాపులు, గనుల కేటాయింపుల్లో ప్రాధాన్యం కల్పించామని చెప్పుకొచ్చారు. మైనార్టీల సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కార్పొరేషన్‌లు డిఫెక్ట్ అయ్యాయని పేర్కొన్నారు. ఏపీకి 34శాతం ఆదాయం వ్యవసాయం నుంచి వస్తోందని.. లైవ్ స్టాక్, ఆక్వా నుంచి ఆదాయం వస్తోందని సీఎం చంద్రబాబు వెల్లడించారు. ప్యాడీ నుంచి వచ్చే ఆదాయం తక్కువ అని చెప్పుకొచ్చారు. అవసరమైన చోట ప్రకృతి సేద్యానికి వెళ్లాలని చెబుతున్నామని అన్నారు. 20 లక్షల ఎకరాలు న్యాచురల్ ఫార్మింగ్ కింద మనం చేస్తున్నామని వివరించారు. దీనికి సంబంధించి అవార్డు కూడా వచ్చిందని ప్రస్తావించారు. ప్రజాస్వామ్య దేశాల్లో ఎక్కడా సరైన నాయకత్వం లేదని.. కేవలం ఇండియాలోనే మాత్రమే ఉందని తెలిపారు. ఎల్‌నినో లాంటివి వచ్చినా నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని సూచిం చారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి కాదని వైసీపీ హయాంలో వదిలేశారని.. కానీ అక్కడే అభివృద్ధి చేసి చూపిస్తున్నామని సీఎంచంద్రబాబు ఉద్ఘాటిం చారు. కొందరు డేటాసెంటర్ గురించి తెలియకుండా మాట్లాడుతున్నారని అన్నారు. పీపీపీ మోడ్‌లో ఆయా ప్రాజెక్టులు నిర్మిస్తే వద్దని చెబితే ఎలా అని ప్రశ్నించారు. విదేశాల్లో సాంకేతికతకు ఆయువుపట్టు లాంటి వ్యాలీలు వస్తుంటే ఎందుకు ఇండియాలో రాకూడదని ప్రశ్నించారు. వేల్ఫేర్ ఇవ్వాలనే వారు అభివృద్ధి గురించి పట్టించుకోవాలని.. ప్రజలు కూడా ఈ విషయాన్ని ఆలోచిం చాలని సూచించారు. అభివృద్ధి కోసం ప్రజల భాగస్వామ్యం ఏంటో కూడా ఆలోచించాలని అన్నారు. ప్రతిసంవత్సరం ఇలా ప్రజల ముందు ఉంచుతానని అన్నారు. దీనిపై చర్చ జరగాలని తెలిపారు. ప్రతి ప్రాజెక్టు ఎప్పటికీ పూర్తి అవుతుందనేది టైం లైన్ పెట్టి చెబుతామని స్పష్టం చేశారు. విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్‌లో 49 ప్రాజెక్టుల్లో రూ.10లక్షల కోట్ల పెట్టుబడి పెడితే 24 లక్షల ఉద్యోగాలు వస్తాయని చెప్పుకొచ్చారు. ఇండి యాలో అత్యంత వేగంగా విశాఖపట్నం అభివృద్ధి చెందుతుందని వివరిం చారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై.. సీఎం చంద్రబాబు పరోక్షంగా సెటైర్లు వేశారు. గొడ్డలి పార్టీకి నేరాలు చేయడం అలవాటైం దని ఎద్దేవా చేశారు. సీసీటీవీ ఫుటేజ్ సమీపంలో నేరాలు చేసి గొడ్డలి పార్టీ నేతలు దొరికిపోతున్నారని వ్యగ్యంగా మాట్లాడారు. 2019 నుంచి 2024వరకుచివరకు ఆర్టీజీఎస్‌నుకూడా సర్వనాశనం చేశారని ధ్వజమెత్తారు.

# ప్రజలకు తెలిసేలా రాష్ట్ర సమగ్ర సమాచారం

- వైసీపీ అధికారంలో ఉండగా 10.3 శాతం వృద్ధి
- ప్రస్తుతం 11.3శాతం వృద్ధి సాధించాం
- సమాజంలో మార్పు కోసమే పీ4 కార్యక్రమం
- బ్రాండ్ ఆంధ్ర పునరుద్ధరణకు చర్యలు చేపట్టాం
- కూటమి ప్రభుత్వ సమర్థతకు భోగాపురం నిదర్శనం
- మహిళా సంఘాలకు రూ.14,757 కోట్లతో వివిధ కార్యక్రమాలు
- పెట్టుబడుల ఆకర్షణకు 28 నూతన పారిశ్రామిక పాలసీలు
- 23 లక్షల కోట్ల ఎంవోయూలు కుదుర్చుకున్నాం
- ఆర్థికస్థితిపై మరో శ్వేతపత్రం విడుదల చేసిన సిఎం చంద్రబాబు



అమరావతి,ఆగస్ట్4 : రాష్ట్ర సమగ్ర సమాచారం ప్రజలకు తెలపడం ముఖ్యమని సీఎం చంద్రబాబు అన్నారు. సంపద పెరిగితేనే ఉపాధి పెరుగుతుంది. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు 10.3 శాతం మాత్రమే వృద్ధి సాధించినట్లు తెలిపారు. ప్రస్తుతం 11.3శాతం వృద్ధి సాధించామని ముఖ్యమంత్రి వెల్లడించారు.జీవన ప్రమాణాలు పెంచగలిగితేనే సంతృప్తి. సమాజంలో మార్పు తేవాలనే పీ4 కార్యక్రమం తీసుకొచ్చాం. పీ4 వల్ల 2.4లక్షల కుటుంబాలకు సాయం అందుతోంది. సమాజంలో ఆర్థిక అసమానతలు తగ్గించడమే ప్రథమ ప్రాధాన్యం. పేదరికం లేని సమాజం చూడాలనేది నా కల. అందుకే.. మార్గదర్శి- బంగారు కుటుంబం నినాదం తీసుకొచ్చానని చంద్రబాబు వివరించారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆర్థికశాఖపై శ్వేతపత్రం విడుదల చేశారు. ప్రజలకు ఆర్థిక పరిస్థితిపై సమగ్ర సమాచారం చెబుతున్నా.. ఇదొక చారిత్రక అంశం. ఇప్పటి వరకు ఏడు శ్వేతపత్రాలు విడుదల చేశాం. ఎప్పటికప్పుడు ప్రోగ్రెస్ రిపోర్టులు ప్రజలకు తెలియజేయాలన్నదే తమ లక్ష్యం అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడ్డాక బ్రాండ్ ఆంధ్ర పునరుద్ధరణకు చర్యలు చేపట్టాం. ఉమ్మడి ఏపీలో తలసరి ఆదాయం రూ.95,231గా ఉండేది. విభజన తర్వాత తెలంగాణ తలసరి ఆదాయం రూ.1,24,104, ఏపీలో తలసరి ఆదాయం రూ.93,903. ఈ పరిస్థితుల నుంచి సీఏజీఆర్ 13.5 శాతం వృద్ధి స్థాయికి చేరాం. 2019-24 మధ్య జీఎస్‌డీపీ వృద్ధిరేటు 3.18 శాతం తగ్గింది. వృద్ధిరేటు తగ్గడంతో రూ.6.94లక్షల కోట్ల నష్టం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం బాగా పనిచేస్తుందనేందుకు భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవం నిదర్శనం అన్నారు. ప్రభుత్వం పనిచేస్తే ప్రజలు ఎలా స్పందిస్తారో అన్నదానికి భోగాపురం ఉదాహరణ అని అన్నారు. భవిష్యత్తు అనుసంధానానికి అంతర్జాతీయ గేట్‌వేగా తయారు చేశాం. రెండు తెలుగు రాష్ట్రాలు కూడా నేనే అభివృద్ధి చేశా. సమైక్యాంధ్రప్రదేశ్‌లో తెలుగు జాతి కోసం అభివృద్ధి చేశాం. పాలన బాగుంటే దాని ఫలితాలు ప్రజా జీవితంలో ప్రస్ఫుటం అవుతాయన్నారు. ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాల అమలుకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాం. బీసీ, మైనార్టీలకు పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. కేంద్రం నుంచి వచ్చే నిధులతోనూ పథకాలు కొనసాగిస్తున్నాం. రైల్వే, రహదారుల కోసం కేంద్రం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తోంది. మహిళా సంఘాలకు రూ.14,757 కోట్లతో వివిధ కార్యక్రమాలు చేపట్టాం. 97 శాతం మహిళా సంఘాలు బ్యాంకు రుణాలు వినియోగించుకుంటున్నాయి. పెట్టుబడుల ఆకర్షణకు 28 నూతన పారిశ్రామిక పాలసీలు తీసుకొచ్చా. 23 లక్షల కోట్ల ఎంవోయూలు చేసుకున్నాం. దేశంలోనే పీపీపీ ప్రాజెక్టుల అమలులో ఏపీదే అగ్రస్థానం. ప్రజలకు అందుతున్న సేవలపై ప్రజాభిప్రాయం తీసుకుంటున్నాం. అందుకు అనుగుణంగా చర్యలు చేపడుతున్నాం. ఏఐని ఉపయోగించి మెరుగైన సేవలందించే పని పెద్ద ఎత్తున చేస్తున్నాం. గొడవలు పడితే సాధించేది ఏమీ ఉండదు. కష్టపడి పనిచేస్తే ఫలితం పదిరెట్లు ఉంటుందని సీఎం వివరించారు. 2024లో ఎవరూ ఊహించని విజయం సాధించామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ ప్రజెంటేషన్ బాధ్యత గల ప్రభుత్వం ఇచ్చే నివేదిక అని చెప్పుకొచ్చారు. సమర్థవంతంగా ప్రభుత్వాలు పనిచేసి.. గవర్నెన్స్ బాగుంటే ప్రజలపై ప్రభావం ఉంటుందన్నారు. 2024లో ఒక సైలెంట్ రివల్యూషన్ ప్రజల్లో వచ్చిందన్నారు. 1982, 1994, తాజాగా 2024లో ఇలాంటి ఫలితాలు చూశామన్నారు. 2024లో 94శాతం స్ట్రయిక్ రేట్ సాధించామని... అది ఊహించని విప్లవమని తెలిపారు. రాష్ట్రవిభజన తరువాత ఏపీ వ్యవసాయాధారిత రాష్ట్రంగా అయిపోయిందని.. 58 శాతం ప్రజలకు 46 శాతం మాత్రమే వనరులు దక్కాయన్నారు. రెండు రాష్ట్రాలను ఉమ్మడిగా అభివృద్ధి చేశామని చెప్పారు. జగన్ హయాంలో ఏపీలో విధ్వంసం జరిగిందని.. దీనివల్ల రాష్ట్ర ఆదాయం పడిపోయిందని సీఎం విమర్శించారు. ఎక్కడ చూసినా పాలన దెబ్బతిన్నదని... అధికారులలో కూడా నైతిక స్థైర్యం దెబ్బతిన్నట్లు తెలిపారు. ఓ వ్యక్తి డామేజ్ అయితే పర్వాలేదని.. బ్రాండ్ పోతే చాలా కష్టమన్నారు. ఆనాడు ఏపీ నుంచి పరిశ్రమలు వెళ్లిపోయాయన్నారు. ఎన్డీఏ వచ్చాక రివైవల్, రీబిల్డ్ స్టార్ట్ చేశామని తెలిపారు. బ్రాండ్ ఆంధ్రా రివైవ్ అయితే మిగిలినవి అన్నీ ఆటోమెటిగ్‌గా రివైవ్ చేయగలమని వివరించారు. విభజన తరువాత 5 ఏళ్లలో 13.5శాతం వృద్ధి సాధించినట్లు చెప్పుకొచ్చారు. ఇదే వృద్ధి కొనసాగి ఉండి ఉంటే ఏపీ పరిస్థితి మరోలా ఉండేదన్నారు. 2023-24లో ఏపీకి జీరో డెట్ సస్టైనబిలిటీ అని నీతి అయోగ్ చెప్పిందని.. దీనికి కారణం క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ పెట్టకపోవడమే అని చంద్రబాబు తెలిపారు. ప్రభుత్వ ఆస్తులను మార్టిగేజ్ చేశారని.. లిక్కర్ భవిష్యత్తు ఆదాయాన్ని తాకట్టు పెట్టారని మండిపడ్డారు. అప్పుల రేట్ ఆఫ్ ఇంట్రస్ట్ భారీగా పెంచేశారని... దీంతో అప్పుపుట్టకపోవడంతో కేంద్ర పథకాలను డైవర్ట్ చేశారని ఆరోపించారు. రూ.48616 కోట్ల పెండింగ్ బిల్లులను రూ.29,259 కోట్లకు చెల్లించి తగ్గించగలిగామన్నారు. 86 కేంద్రప్రాయోజిత పథకాలను రివైవ్ చేశామన్నారు. రూ.45,138 కోట్లను కేంద్ర ప్రయోజిత పథకాలు కింద ఖర్చు చేయగలిగామని తెలిపారు. స్థానిక సంస్థలకు ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్లు వచ్చినా వాటిని మళ్లించారని.. వాటిని కూడా సరిచేసినట్లు సీఎం తెలిపారు. ఇప్పటివరకూ రూ.49,401కోట్లు సంక్షేమంపై ఖర్చు చేశామన్నారు. మెగా డీఎస్సీ విషయంలో కోడిగుడ్లపై ఈకలు పీకుతున్నారంటూ మండిపడ్డారు. లిక్కర్ షాపులు, గనుల కేటాయింపుల్లో ప్రాధాన్యం కల్పించామన్నారు. మైనార్టీల సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# ఇ20 పెట్రోల్ వినియోగంపై ముందుకే

- రాజ్యసభలో కేంద్రమంత్రి స్పష్టీకరణ

న్యూఢిల్లీ,ఆగస్ట్4 : దేశంలో పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్ మిశ్రమాన్ని ఉపయోగించే ఇ20 పెట్రోల్ పాలసీ అమలుపై కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ వేదికగా కీలక స్పష్టత ఇచ్చింది. ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) ఎంపీ సంజయ్ సింగ్ అడిగిన ప్రశ్నకు పెట్రోలియం శాఖ సహాయ మంత్రి సురేశ్ గోపి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ఇ20 ఇంధన వినియోగం, పాత వాహనాల భద్రత, దీని వల్ల చేకూరే ప్రయోజనాలను కేంద్రం సమగ్రంగా వివరించింది. దేశవ్యాప్తంగా ఇ20 పెట్రోల్ వినియోగాన్ని దశలవారీగా వేగవంతం చేస్తున్నామని, ఈ పాలసీ ద్వారా ప్రధానంగా మూడు ప్రయోజనాలు ఉన్నాయని ప్రభుత్వం వెల్లడించింది. ముడి చమురు దిగుమతులపై భారత్ ఆధారపడటాన్ని తగ్గించడంతో పాటు, పెద్ద ఎత్తున విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేయడం దీని ప్రధాన లక్ష్యమని చెప్పింది. చెరకు, మొక్కజొన్న వంటి పంటలకు అదనపు మార్కెట్ అవకాశాలు కల్పించడం ద్వారా రైతులకు మెరుగైన మద్దతు ధర, అదనపు ఆదాయం అందుతుందని వెల్లడించింది. ఇంధనంలో ఇథనాల్ కలపడం వల్ల కార్బన్ ఉద్గారాలు గణనీయంగా తగ్గి, పర్యావరణానికి మేలు జరుగుతుందని పేర్కొంది.

# నల్ల కాగితాలతో 500 నోట్లు అంటూ బురిడీ

- కోటి కోసం 13 లక్షలు పోగొట్టుకున్న బాధితుడు

భద్రాద్రి కొత్తగూడెం,ఆగస్ట్4 : రూ.కోటి వస్తుందని నమ్మి రూ.13 లక్షలు పోగొట్టుకున్న సంఘటనలో నిందితుణ్ని అరెస్టు చేసినట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ డీఎస్పీ సతీష్‌కుమార్ తెలిపారు. అశ్వారావుపేట ఠాణాలో మంగళవారం విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. డీఎస్పీ కథనం మేరకు.. ఏపీలోని ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం చేబ్రోలుకు చెందిన పత్తిపాటి ప్రేమ్‌చంద్ కొన్నాళ్ల కిందట అశ్వారావుపేట వచ్చి ఫైర్ కాలనీలో నివాసముంటున్నాడు. జల్సాలకు అలవాటు పడి మోసపూరితంగా సంపాదించే మార్గాలను ఎంచుకున్నాడు. అశ్వారావుపేటకు చెందిన వ్యాపారి మధుబాబును గత ఏడాది డిసెంబరులో కలిసి తనకు రూ.15 లక్షలు ఇస్తే రూ.కోటి ఇస్తానని మాయమాటలు చెప్పాడు. నోట్లను క్షణాలలోనే తయారు చేస్తానని నమ్మించి రసాయనాలు కలిపిన నీళ్లలో నల్లని కాగితాలను ముంచి అప్పటికే చేతి వేళ్ల మధ్య అసలు నగదు నోట్లు దాచి ఉంచిన అసలు రూ.500 నోట్లుగా మారినట్లు నమ్మించాడు. కొద్దిరోజుల్లోనే నల్లని కాగితాలను నోట్లుగా తయారు చేసి రూ.కోటి ఇస్తానని చెప్పాడు. దీనికి రూ.15 లక్షలు ఇవ్వాల్సి ఉంటుందన్నాడు. ఇది నమ్మిన మధుబాబు నిందితుడికి తొలి విడతగా రూ.11 లక్షలు ఇచ్చాడు. ఆ తర్వాత రసాయనాలు కొనుగోలు చేయాలని చెప్పడంతో మరో రూ.2 లక్షలు ఇచ్చాడు. నెలలు గడుస్తున్నా ఇస్తానన్న రూ.కోటి ఇవ్వకపోవడంతో మోసపోయినట్లు ఆలస్యంగా తెలుసుకున్న బాధితుడు పోలీసులను ఆశ్రయించి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశాడు. ÷ర్ కాలనీలో నిందితుడు ప్రేమ్‌చంద్‌ను మంగళవారం అరెస్టు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. నిందితుడి నుంచి రూ.500 నోట్ల పరిమాణంలో కత్తిరించిన 20,000 నల్లటి కాగితాలు 20 కట్టలు, రెండు రసాయనాల సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.

# అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలకు జీతభత్యాలు ఎందుకు

## ఎపి అసెంబ్లీ స్పీకర్ సూటి ప్రశ్న




విజయవాడ,ఆగస్ట్4 : ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాని ఎమ్మెల్యేలపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజల కోసం పోరాటం చేయాల్సిన ఎమ్మెల్యేలు అసెంబ్లీకి ఎందుకు రావడం లేదని ఆయన ప్రశ్నించారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో మండలి వెంకట కృష్ణారావు శత జయంతి సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రం, నియోజకవర్గాల కోసం పని చేయకపోతే మీరెందుకంటూ ఎమ్మెల్యేలపై ప్రశ్నల వర్షం గుప్పించారు. అసెంబ్లీకి రాకపోతే జీతభత్యాలు ఎందుకు ఇవ్వాలని సూటిగా ప్రశ్నించారు. ఇదే విషయాన్ని స్పీకర్ల కాన్ఫరెన్స్‌లోనూ తీర్మానించినట్లు స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు. అసెంబ్లీకి రాని వారికి జీతభత్యాలు ఇవ్వకూడదంటే దానిపైనా చర్చ చేస్తున్నారని ఆగ్రహించారు. ఒకప్పుడు అసెంబ్లీలో ఎమ్మెల్యేల ప్రసంగాలు చూసి.. మళ్లీ ఎప్పుడు సమావేశాలు నిర్వహిస్తారా? అని ఎదురు చూసేవాళ్లమని అన్నారు. నేడు అసెంబ్లీలో అలా మాట్లాడే వారు ఎవరైనా ఉన్నారా? అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు సమావేశాల్లో బూతులు తిట్టుకోవడమే సరిపోతుందని వ్యాఖ్యానించారు. నేటి రాజకీయాల్లో పూర్తిగా విలువలు పోయాయని స్పీకర్ అన్నారు. రోవైపు, తెలుగు భాషను ప్రోత్సహించడంపైనా అయ్యన్నపాత్రుడు స్పందించారు. మన భాషను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాల్సిన బాధ్యతను ప్రభుత్వం తీసుకోవాలని సూచించారు. తెలుగును శాసనసభలో ప్రోత్సహించడం కోసం సభాపతిగా తాను బాధ్యత తీసుకుంటానని పేర్కొన్నారు. అసెంబ్లీలో ప్రతి ఎమ్మెల్యే తెలుగులో మాట్లాడితేనే మైక్ ఇస్తానని, లేదంటే మైక్ కట్ చేస్తానని తేల్చి చెప్పారు. మండలి వెంకట కృష్ణారావు, వెంకయ్య నాయుడు, ఎన్టీఆర్ వంటి వారిని నేటి తరం నేతలు ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యేలకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు సూచించారు.

# నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న ప్రాంతాల్లో జల్ జీవన్ పనుల వేగం

- తీర ప్రాంత తాగునీటికి జల్ జీవన్ భద్రత
- లక్ష్యం దిశగా అమరజీవి జలధార మెగా వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుల పనులు
- రెండు ప్రాజెక్టుల కింద రూ.270 కోట్ల విలువైన పనులు పురోగతి
- 400 కిలోమీటర్లకు పైగా పైప్‌లైన్ నిర్మాణం పూర్తి
- ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టుల పురోగతిపై పవన్ సమీక్ష

మంగళగిరి, ఆగస్టు 4 : ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పరిధిలో జల్ జీవన్ మిషన్ కింద అమరజీవి జలధార ప్రాజెక్టు ద్వారా ఆయా జిల్లాల పరిధిలోని తీర ప్రాంత గ్రామాల తాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం లభించనుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ తాగునీటి సరఫరా శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పరిధిలో 33 లక్షల మందికి దాహార్తి తీర్చే బలమైన సంకల్పాన్ని ఈ ప్రాజెక్టుల ద్వారా ముందుకు తీసుకువెళ్తున్నామని తెలిపారు. నిర్ణీత గడువులోపు ముఖ్యమైన నిర్మాణాలు పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని అధికారులను ఆదేశించారు. నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి అక్కడ జల్ జీవన్ పనుల వేగం మరింత పెంచాలని స్పష్టం చేశారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పరిధిలో చేపట్టిన జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టుల పురోగతిపై పవన్ కళ్యాణ్ సమీక్షించారు. ఇన్ టేక్ వెల్స్, వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, రిజర్వాయర్లతోపాటు పైప్‌లైన్ల నిర్మాణం వంటి కీలక పనుల పురోగతికి సంబంధించిన వివరాలపై ఆర్.డబ్ల్యూ.ఎస్. అధికారులతో సమీక్షించారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో రూ.3,050 కోట్లతో చేపట్టిన పనులు నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా సాగుతుండడంపట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. పనుల పురోగతి వివరాలు ఈ సమీక్షలో పనుల వివరాలను అధికారులు తెలియజేశారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలో రూ.1,650 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన మెగా వాటర్ గ్రిడ్ పథకాన్ని 10 నియోజకవర్గాల పరిధిలో సుమారు 20 లక్షల మందికి తాగునీరు అందించే లక్ష్యంతో ప్రారంభించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి రెండు ఇంటేక్ వెల్స్, యాక్సెస్ బ్రిడ్జిల నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నట్టు అధికారులు తెలిపారు. 111 ఓఒఆ, 75 ఓఒఆ సామర్థ్యాలతో ఏర్పాటు చేస్తున్న నీటి శుద్ధి కేంద్రాల్లో ఒకటి నిర్మాణ దశలో ఉన్నట్టు వివరించారు. ఇప్పటి వరకు ఈ ప్రాజెక్టు కోసం రూ.151 కోట్లకు పైగా ప్రభుత్వం వెచ్చించగా, 182 కిలోమీటర్ల మేర పైప్‌లైన్ నిర్మాణం పూర్తయింది. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిధిలో రూ.1,400 కోట్లతో చేపట్టిన ప్రాజెక్టు ద్వారా సుమారు 13.50 లక్షల మందికి తాగునీటి కష్టాలు తీరనున్నాయి. దీనికి సంబంధించి ఇంటేక్ వెల్, యాక్సెస్ బ్రిడ్జి, 155 మిలియన్ లీటర్ల సామర్థ్యం కలిగిన నీటి శుద్ధి ప్రాజెక్టులు పురోగతిలో ఉన్నాయి. రెండు పథకాల కింద సుమారు 400 కిలోమీటర్ల పైప్‌లైన్ నిర్మాణం పూర్తయినట్టు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "ఉభయ గోదావరి జిల్లాల పరిధిలోని గ్రామీణ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించే లక్ష్యంతో గత ఏడాది డిసెంబర్‌లో పశ్చిమ గోదావరి జిల్లా పెరవలిలో రూ.3,050 కోట్ల అంచనా వ్యయంతో అమరజీవి జలధారకు శ్రీకారం చుట్టాం. రెండు మెగా వాటర్ గ్రిడ్ పథకాల నిర్మాణంలో కీలకమైన ఇంటేక్ వెల్స్, వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, రిజర్వాయర్లు, పైప్‌లైన్ నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయి. పనులన్నీ నిర్ణీత గడువులోపు పూర్తి చేసేలా సంబంధిత శాఖలతో సమన్వయంతో పని చేయాలి.ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్లతో నిరంతర పర్యవేక్షణ కేటాయింపుల ప్రక్రియ పూర్తయ్యి నత్తనడకన నడుస్తున్న పనులపై దృష్టి సారించాలి. ముఖ్యంగా పైపు లైన్ల నిర్మాణానికి సంబంధించి ఇతర శాఖల అనుమతులు పెండింగ్ లో ఉంటే ఆ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి. ఆర్ అండ్ బి, జాతీయ రహదారి అథారిటీ, పంచాయతీరాజ్ శాఖలు, అవసరం ఉన్న చోట అటవీశాఖలతో సమన్వయం చేసుకుంటూ, పనులు సకాలంలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలి. జిల్లా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ప్రాజెక్టు మానిటరింగ్ యూనిట్ల ద్వారా పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, రాష్ట్ర కార్యాలయానికి సమాచారం ఇవ్వాలి. ముఖ్యంగా నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న తీర ప్రాంత గ్రామాల్లో పనుల వేగం పెంచాలి. అదే సమయంలో నిర్మాణ పనుల నాణ్యతలో రాజీ పడవద్దు.త్వరలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన జల్ జీవన్ మిషన్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలన చేపడతా. నిర్మాణ పనులకు సంబంధించి నాణ్యతాపరమైన తనిఖీలు స్వయంగా నిర్వహిస్తాం.

# ట్రంప్ కొత్త టారిఫ్‌లపై 25 రాష్ట్రాల కోర్టు పోరు

**దిగుమతి సుంకాలు చట్టవిరుద్ధమని ప్రకటించాలని డెమోక్రాటిక్ రాష్ట్రాల పిటిషన్**

బలగం టీవీ, హైదరాబాద్



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అమలు చేస్తున్న కొత్త దిగుమతి సుంకాలను (టారిఫ్‌లు) వ్యతిరేకిస్తూ 25 డెమోక్రాటిక్ రాష్ట్రాలు అమెరికా కోర్టును ఆశ్రయించాయి. ఇప్పటికే కోర్టు కొట్టివేసిన సుంకాలను ట్రంప్ ప్రభుత్వం మరోసారి అమలు చేసేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపిస్తూ యూఎస్ కోర్ట్ ఆఫ్ ఇంటర్నేషనల్ ట్రేడ్‌లో పిటిషన్ దాఖలు చేశాయి.

అమెరికా దిగుమతుల్లో 99.4 శాతం వాటా కలిగిన 60 దేశాలపై కొత్త టారిఫ్‌లు విధించాలని ట్రంప్ ప్రభుత్వం నిర్ణయించింది. గతంలో అమల్లో ఉన్న 10 శాతం గ్లోబల్ లెవీల స్థానంలో 10 నుంచి 12.5 శాతం వరకు కొత్త సుంకాలను అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వెట్టిచాకిరీ (Forced Labour) ద్వారా తయారైన ఉత్పత్తుల దిగుమతులను అరికట్టడమే లక్ష్యమని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, ఈ నిర్ణయం అమెరికా వినియోగదారులు, వ్యాపార సంస్థలపై అదనపు ఆర్థిక భారం మోపుతుందని రాష్ట్రాలు వాదించాయి.

చట్టవిరుద్ధమని ప్రకటించాలని డిమాండ్

న్యూయార్క్ అటార్నీ జనరల్ లెటిటియా జేమ్స్, గవర్నర్ క్యాథీ హోచుల్‌తో పాటు 25 రాష్ట్రాల కూటమి ఈ టారిఫ్‌లను చట్టవిరుద్ధంగా ప్రకటించాలని కోర్టును కోరింది. సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తిన్న తర్వాత ట్రంప్ ప్రభుత్వం కొత్త సుంకాల పేరుతో కుటుంబాలు, వ్యాపారులపై మళ్లీ చట్టవిరుద్ధంగా పన్నుల భారం మోపుతోందని లెటిటియా జేమ్స్ ఆరోపించారు.

భారత్‌పైనా ప్రభావం

భారత్‌తో పాటు మరో 16 దేశాలపై అమెరికా 10 శాతం టారిఫ్‌లను అమలు చేసింది. తొలుత 12.5 శాతం సుంకాన్ని ప్రతిపాదించినప్పటికీ, బలవంతపు కార్మిక వ్యవస్థలో తయారైన వస్తువుల దిగుమతులను నిషేధిస్తూ భారత్ విదేశీ వాణిజ్య విధానంలో మార్పులు చేయడంతో ఆ రేటును 10 శాతానికి తగ్గించింది.

సెక్షన్ 301 దుర్వినియోగం చేస్తున్నారన్న ఆరోపణ

1974 ట్రేడ్ యాక్ట్‌లోని సెక్షన్ 301 ఆధారంగా ఈ సుంకాలను విధిస్తున్నామని ట్రంప్ ప్రభుత్వం చెబుతోంది. అయితే ఆ చట్టంలోని నిబంధనలను ప్రభుత్వం పాటించలేదని, వెట్టిచాకిరీ నివారణకు సంబంధం లేకుండా రాజకీయ, ఆర్థిక ప్రయోజనాల కోసం ఈ టారిఫ్‌లను ఉపయోగిస్తోందని డెమోక్రాటిక్ రాష్ట్రాలు ఆరోపించాయి.

కాలిఫోర్నియా అటార్నీ జనరల్ రాబ్ బోంటా మాట్లాడుతూ, ఎలాంటి హేతుబద్ధత లేకుండా విధించిన ఈ టారిఫ్‌ల వల్ల అమెరికా ప్రజలపై అదనపు ఖర్చు భారం పడుతోందన్నారు. అధ్యక్షుడికి నచ్చిన దేశాలపై ఇష్టానుసారంగా ఇలాంటి విస్తృత టారిఫ్‌లు విధించే అధికారం రాజ్యాంగం కల్పించలేదని స్పష్టం చేశారు.

అయితే ట్రంప్ ప్రభుత్వం మాత్రం బలవంతపు కార్మిక వ్యవస్థతో తయారైన కొన్ని ఉత్పత్తులపై మాత్రమే అదనపు సుంకాలు విధిస్తున్నామని, ప్రపంచ వాణిజ్యంలో వెట్టిచాకిరిని అరికట్టడమే తమ లక్ష్యమని సమర్థించుకుంది. అయితే ఈ వాదనలను 25 రాష్ట్రాల కూటమి పూర్తిగా ఖండించింది.



# పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు.. కువైట్‌లో భారీ పేలుళ్లు

**– కువైట్‌లోని యూఎస్ స్థావరంపై ఐఆర్‌జీసీ దాడులు; ఒమాన్ తీరంలో నౌకపై దాడి**

**– ఇది ఆఖరి అవకాశమంటూ ట్రంప్ హెచ్చరించిన మరుసటి రోజే ఆందోళనకర పరిణామాలు**

బలగం టీవీ, న్యూఢిల్లీ

పశ్చిమాసియా ప్రాంతంలో అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రరూపం దాల్చాయి. కువైట్‌లోని అమెరికా సైనిక స్థావరాన్ని లక్ష్యంగా చేసుకుని ఇరాన్‌కు చెందిన ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (IRGC) డ్రోన్లతో విరుచుకుపడింది. కనీసం మూడు డ్రోన్లతో ఈ దాడి జరిగినట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంది. దీనికి ఆనుకుని ఉన్న ఇరాక్ సరిహద్దు ప్రాంతమైన బస్రాలోనూ భారీ పేలుళ్ల శబ్దాలు వినరాగా, కువైట్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించినట్లు వార్తలు వెలువడుతున్నాయి.

మరోవైపు ఒమాన్ సమీపంలో హార్ముజ్ జలసంధి పరిసరాల్లో ప్రయాణిస్తున్న ఒక వాణిజ్య రవాణా నౌకను ఏదో అనుమానాస్పద వస్తువు బలంగా ఢీకొట్టింది. నౌక నుంచి అత్యవసర సందేశం అందడంతో యుకేఎంటీఓ (UKMTO) దర్యాప్తు ప్రారంభించి, ఆ మార్గంలో ప్రయాణించే నౌకలకు హైఅలర్ట్ జారీ చేసింది.

యూకేఎంటీఓ హెచ్చరిక:

"ఒమాన్ తీరంలో వాణిజ్య నౌకపై దాడి ఘటనపై విచారణ జరుపుతున్నాం. ఆ ప్రాంతంలో నడిచే నౌకలు అత్యంత అప్రమత్తంగా ఉండాలి."

ట్రంప్ హెచ్చరికల వేళ ఘర్షణ!

ఇరాన్ ఒప్పందం చేసుకోవడానికి ఇదే 'చివరి అవకాశం' అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించిన మరుసటి రోజే ఈ దాడులు జరగడం గమనార్హం. ఇరాన్ విజ్ఞప్తి మేరకు, సౌదీ, యూఏఈ, ఖతార్‌లతో కలిసి చర్చలు జరుపుతున్నామని ట్రంప్ పేర్కొన్నారు. అయితే ట్రంప్ వ్యాఖ్యలను ఇరాన్ విదేశాంగ శాఖ తీవ్రంగా ఖండించింది. అమెరికాతో ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ ఎలాంటి చర్చలు జరగడం లేదని స్పష్టం చేసింది.

# ఫ్రాన్స్ నుంచి బ్రిటన్ వెళ్తుండగా బోటులో అగ్నిప్రమాదం





**అక్రమంగా సరిహద్దులు దాటేందుకు యత్నించిన వలసదారులు**

**– రంగంలోకి దిగి ప్రాణాలు కాపాడిన బ్రిటన్, ఫ్రాన్స్ రెస్క్యూ టీమ్‌లు**

బలగం టీవీ, హైదరాబాద్

ఫ్రాన్స్ నుంచి బ్రిటన్‌కు ఇంగ్లిష్ ఛానెల్ ద్వారా అక్రమంగా సరిహద్దు దాటేందుకు యత్నించిన వలసదారులకు ఘోర ప్రమాదం తప్పింది. మంగళవారం వేకువజామున వలసదారులతో ప్రయాణిస్తున్న ఒక నాటు పడవలో ఒక్కసారిగా అగ్నిప్రమాదం సంభవించింది. సమాచారం అందుకున్న బ్రిటన్, ఫ్రాన్స్ రెస్క్యూ బృందాలు తక్షణమే స్పందించి దాదాపు 157 మంది వలసదారులను సురక్షితంగా రక్షించాయి.

సరైన భద్రతా ప్రమాణాలు పాటించకుండా, పరిమితికి మించి ప్రయాణికులతో వెళ్తున్న సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. బౌలోగ్నే-సుర్-మెర్ సరిహద్దు పరిధిలోని కోస్ట్ గార్డ్ అధికారులు సమయస్ఫూర్తితో వ్యవహరించడంతో పెద్ద ప్రమాదం తపినట్లయింది.

ఇంగ్లిష్ ఛానెల్ రెస్క్యూ అప్‌డేట్:

"బోటు చాలా వరకు కాలిపోయినప్పటికీ, సకాలంలో నిర్వహించిన రెస్క్యూ ఆపరేషన్ ద్వారా 157 మందిని ప్రాణాలతో బయటకు తీశాం."

— ఫ్రాన్స్-బ్రిటన్ కోస్ట్ గార్డ్ అధికారులు

అత్యంత ప్రమాదకరమైన 'మరణ మార్గం'!

యూరప్ దేశాలకు చేరుకునేందుకు వలసదారులు అత్యంత ప్రమాదకరమైన ఇంగ్లిష్ ఛానెల్ మార్గాన్నే ప్రధానంగా ఎంచుకుంటున్నారు. తగిన జాగ్రత్తలు లేకపోవడం, చిన్నపాటి పడవలను వినియోగించడం వల్ల ఈ మార్గంలో తరచూ విషాదాలు చోటుచేసుకుంటున్నాయి. నివేదికల ప్రకారం 2018 నుండి 2025 మధ్య కాలంలోనే ఈ జలమార్గంలో బోటు ప్రమాదాలకు గురై సుమారు 168 మంది వలసదారులు ప్రాణాలు కోల్పోయారు.

## ఇరాన్‌పై కొత్త వ్యూహానికి అమెరికా సన్నాహాలు

**సంప్రదాయానికి భిన్నంగా చర్యలు చేపట్టాలని సైన్యానికి సెంట్‌కామ్ ఆదేశాలు**

బలగం టీవీ, న్యూఢిల్లీ

ఇరాన్‌తో ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో పశ్చిమాసియాలో మోహరించిన అమెరికా బలగాలకు అమెరికా సెంట్రల్ కమాండ్ (సెంట్‌కామ్) కొత్త వ్యూహాలతో ముందుకెళ్లాలని ఆదేశించినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఇరాన్‌పై ఒత్తిడి పెంచేందుకు సంప్రదాయ దాడులకు భిన్నంగా ఆధునిక, వినూత్న పద్ధతులను అనుసరించాలని సైనికులకు సూచించినట్లు సమాచారం.

సెంట్‌కామ్ ఇంటెలిజెన్స్ విభాగం యుద్ధ వ్యూహాన్ని సమీక్షిస్తూ, ఇరాన్ ప్రతిఘటనను ఎదుర్కొనేందుకు కొత్త కార్యాచరణ అవసరమని పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఆపరేషనల్ సామర్థ్యాన్ని మరింత మెరుగుపరిచేలా సైనికులకు మార్గనిర్దేశం చేస్తున్నట్లు అమెరికా నౌకాదళానికి చెందిన అడ్మిరల్ కూపర్ వెల్లడించారు.

సెంట్‌కామ్ ప్రతినిధి కెప్టెన్ తిమోతీ హాకిన్స్ మాట్లాడుతూ, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వినూత్న వ్యూహాలతో వ్యవహరించడం అమెరికా సెంట్రల్ కమాండ్‌కు ఉన్న ప్రత్యేకత అని తెలిపారు. సైనికుల పనితీరును మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం మార్గదర్శకాలు జారీ చేస్తున్నట్లు చెప్పారు.

ఇరాన్‌పై తాజా దాడికి సిద్ధంగా ఉన్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించకముందే సైనికులకు ఈ మేరకు ఈ-మెయిల్ ద్వారా ఆదేశాలు పంపినట్లు సమాచారం. అయితే సౌదీ అరేబియా యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్ జోక్యంతో ఇరాన్‌పై ప్రతిపాదిత దాడిని అమెరికా తాత్కాలికంగా వాయిదా వేసినట్లు అంతర్జాతీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే ఈ అంశంపై అమెరికా ప్రభుత్వం అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు.



## పట్టుపురుగుల పెంపకం.. ఆదాయ మార్గం..

**- కలెక్టర్ గరిమ అగ్రవాల్**

బలగం టీవీ, వేములవాడ :

పట్టు పురుగుల పెంపకం ఆదాయం పొందేందుకు ఒక మార్గమని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు.

చందుర్తి మండలం మల్యాల గ్రామంలో కల్లెడ శైలేష్, కల్లెడ లక్ష్మణ్ రెండు ఎకరాల్లో మల్బరీ సాగు చేస్తూ.. షెడ్ వేసి పట్టు పురుగులు పెంచుతుండగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మంగళవారం పరిశీలించారు.

ముందుగా మల్బరీ తోట సాగును పరిశీలించి.. మొక్కల రకం, ఎన్ని ఎకరాల్లో వేశారో ఆరా తీశారు. అనంతరం షెడ్లో పట్టు పురుగుల పెంపకం పరిశీలించి.. పురుగులు ఎక్కడి నుంచి తెస్తారు? ఎన్ని రోజుల్లో పట్టు తీయవచ్చు తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. మల్బరీ తోట సాగు, షెడ్ల నిర్మాణం, ఇతర పరికరాల కోసం సెరికల్చర్ శాఖ సబ్సిడీ అందిస్తుందని తెలిపారు. 25 రోజుల్లోనే పట్టు చేతికి వస్తుందని అన్నారు . పట్టు పురుగుల శాఖ అధికారుల సూచనల మేరకు రైతులు ముందుకు వచ్చి సాగు చేయాలని సూచించారు. సంప్రదాయ పంటల సాగుకు ప్రత్యామ్నాయంగా రైతులు వీటిని సాగు చేయాలని సూచించారు. ప్రభుత్వ సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, పట్టు పురుగుల శాఖ అధికారి జగన్, తహసీల్దార్ భూపతి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఆకాశమే హద్దుగా ఎదగాలి..



**-స్కైరూట్ ఏరోస్పేస్ ఇంజినీర్లకు కలెక్టర్ ఘన సన్మానం..**

బలగం టీవీ,రాజన్న సిరిసిల్ల:

విద్యార్థులు, యువత ఆకాశమే హద్దుగా భావించి లక్ష్య సాధన దిశగా ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. స్కైరూట్ స్పేస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో ఇటీవల విజయవంతంగా నిర్వహించిన విక్రమ్ ఆగమన్ అంతరిక్ష రాకెట్ ప్రయోగంలో విశిష్ట సేవలు అందించిన సిరిసిల్ల యువ ఇంజినీర్లు అడుపు సంతోష్ కుమార్, అడుపు కిరణ్ కుమార్, బొమ్మదేవి నాగరాజులను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం కలెక్టర్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా యువ ఇంజినీర్లను విద్యార్థులు కలుసుకుని స్పేస్ సిస్టమ్స్, లాంచింగ్ వెహికల్స్‌లో ఉపయోగించే సాంకేతిక పరిజ్ఞానం, ఎదురైన సవాళ్లు, అంతరిక్ష రంగంలో ఉపాధి అవకాశాలపై ఆసక్తిగా తెలుసుకున్నారు.

కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ, రాజన్న సిరిసిల్ల జిల్లా యువకులు అంతరిక్ష రంగంలో సేవలు అందించడం గర్వకారణమని అన్నారు. స్కైరూట్ సంస్థ చేపట్టిన విక్రమ్-1, విక్రమ్-ఎస్ ప్రయోగాలు దేశ అంతరిక్ష రంగంలో కీలకమైనవని పేర్కొన్నారు. యువత ఈ విజయాలను స్ఫూర్తిగా తీసుకుని స్పష్టమైన లక్ష్యంతో ప్రణాళికాబద్ధంగా చదవాలని సూచించారు.క్రమశిక్షణ, పట్టుదల ఉంటే ప్రతి రంగంలో విజయం సాధించవచ్చని తెలిపారు. ఐటీఐ, ఇంజినీరింగ్ విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకుని ఉన్నత అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఆకాంక్షించారు. స్కైరూట్‌లో పనిచేస్తున్న యువ ఇంజినీర్లు తమకు వీలైన సమయంలో జిల్లాలోని విద్యార్థులకు మార్గదర్శనం చేయాలని కోరారు.

సన్మానానికి కృతజ్ఞతలు తెలిపిన అడుపు కిరణ్ కుమార్ మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సన్మానం పొందడం ఎంతో ఆనందంగా, గర్వంగా ఉందన్నారు. విద్యార్థులు చదువుపై శ్రద్ధ పెట్టి లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదివానని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, జిల్లా విద్యాధికారి మొండయ్య, జేఎన్టీయూ ప్రిన్సిపాల్ వేణుగోపాల్, జిల్లా సైన్స్ అధికారి దేవయ్య, పాలిటెక్నిక్ కళాశాల, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## స్కైరూట్ ఏరోస్పేస్ ఇంజినీర్లకు జేఎన్టీయూ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో సత్కారం

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:

రాజన్న సిరిసిల్లలోని జేఎన్టీయూ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో స్కైరూట్ ఏరోస్పేస్ సంస్థలో కీలక పాత్ర పోషిస్తున్న యువ ఇంజినీర్లు అడుపు సంతోష్ కుమార్, అడుపు కిరణ్, బొమ్మదేవి నాగరాజులకు కళాశాల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. టి. వేణుగోపాల్ మాట్లాడుతూ, సాధారణ కుటుంబాల నుంచి వచ్చిన యువత కూడా ఉన్నత లక్ష్యాలను సాధించి దేశానికి గర్వకారణంగా నిలవగలరని ఈ యువ ఇంజినీర్లు నిరూపించారని అన్నారు. వారి విజయగాథ ప్రతి విద్యార్థికి స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు.

అనంతరం స్కైరూట్ ఏరోస్పేస్ ఇంజినీర్లు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, తమను తాము ఎప్పుడూ తక్కువ అంచనా వేసుకోవద్దని సూచించారు. ఇంగ్లీష్‌పై పూర్తి పట్టు లేకపోయినా, కమ్యూనికేషన్ నైపుణ్యాలు పరిమితంగా ఉన్నా నిరుత్సాహపడాల్సిన అవసరం లేదని చెప్పారు. తాము కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చదివి, నేడు స్కైరూట్ ఏరోస్పేస్ ద్వారా భారతదేశపు తొలి ప్రైవేట్ ఆర్బిటల్ రాకెట్ విజయవంతమైన ప్రయోగంలో భాగస్వాములయ్యామని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి సానుకూల దృక్పథంతో నిరంతరం శ్రమిస్తే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని ప్రేరణాత్మక సందేశం అందించారు.ఈ కార్యక్రమలో ప్రొఫెసర్ ధీరజ్ సునేప్రా వివిధ విభాగాల హెచ్‌వోడీలు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజల్లో సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలపై చైతన్యం పెంచాలి..

**రుద్రంగి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ.**

బలగం టీవీ, రుద్రంగి:

గ్రామీణ ప్రాంత ప్రజలకు, యువతకు సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, గంజాయి వల్ల కలిగే అనర్థాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వారిలో చైతన్యం తీసుకురావాలని జిల్లా ఎస్పీ గారు అధికారులకు సూచించారు

మంగళవారం రోజున రుద్రంగి పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆకస్మికంగా తనిఖీ చేసి స్టేషన్‌లోని వివిధ రికార్డులు, కేసుల నిర్వహణ, స్టేషన్ పరిసరాలు, విధుల నిర్వహణ తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరిస్తూ ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించేలా సేవలు అందించాలని, విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.గ్రామాల్లో రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ నిర్వహణను మరింత పటిష్ఠం చేయాలని,అలాగే రౌడీషీటర్లు, గంజాయి, పేకాట, PDS బియ్యం అక్రమ రవాణా వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించాను. గ్రామాలను తరచూ సందర్శిస్తూ ప్రజలకు,యువతకి గంజాయి వలన కలుగు అనర్ధాలపై,సైబర్ నేరాలపై , రోడ్డు ప్రమాదలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.



## అల్మాస్ పూర్ బిఎల్వో ల పని తీరు పై హర్షం..

**-అభినందించి, శాలువాతో సన్మానించిన పాలకవర్గం**

బలగం టీవీ, ఎల్లారెడ్డిపేట



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్పూర్ గ్రామంలో బిఎల్వో ల పని తీరు పై హర్షం వ్యక్తం చేస్తూ గ్రామ పాలకవర్గం అభినందించింది. గ్రామంలో సార్ ప్రోగ్రాంలో భాగంగా 17వ బూత్ బిఎల్వో ఉచిడి కిరణ్మయి, 18 వ వార్డు బిఎల్వో బైకవేణి వాణి 100% పూర్తిచేసి మండలానికి ఆదర్శంగా నిలిచారని గ్రామ సర్పంచ్ నాగెల్లి వెంకటరెడ్డి, ఉప సర్పంచ్ కొర్రి అనిల్ అన్నారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. గ్రామంలో ఉన్న ఓట్లన్నీ ఒక్కటి కూడా పోకుండా గ్రామస్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బడే రమేష్, గట్ల మహిపాల్, సత్తయ్య, లత, పావని, శ్రీ వాణి, కార్యదర్శి సంజీవ్, జిపిఓ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

## కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేసిన ఎస్పీ

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:




రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ శాఖలో క్రమశిక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే స్పష్టం చేశారు. పోలీసు శాఖ ప్రతిష్టకు భంగం కలిగించేలా వ్యవహరించిన ముస్తాబాద్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఓ కానిస్టేబుల్‌ను తక్షణమే సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు.

సదరు కానిస్టేబుల్ సిద్దిపేట జిల్లా శివారులో ఓ మహిళతో ఉండగా స్థానికులు వీడియో చిత్రీకరించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఘటనపై ప్రాథమికంగా అందిన సమాచారాన్ని పరిశీలించిన అనంతరం, పోలీసు శాఖ నిబంధనలు, క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరించినందుకు ఆయనపై సస్పెన్షన్ చర్యలు తీసుకున్నట్లు ఎస్పీ వెల్లడించారు.ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బి. గితే మాట్లాడుతూ.. పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో క్రమశిక్షణ, నైతిక విలువలు పాటించడం అత్యంత ముఖ్యమని అన్నారు. ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే విధంగా ఎవరైనా ప్రవర్తించినా, వారి హోదాతో సంబంధం లేకుండా శాఖాపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీసు శాఖ గౌరవం, ప్రజల నమ్మకాన్ని కాపాడే విషయంలో రాజీ ఉండదని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం, క్రమశిక్షణా ఉల్లంఘనలు, అనుచిత ప్రవర్తనను ఏమాత్రం సహించబోమని ఎస్పీ స్పష్టం చేశారు.

## గిఫ్ట్ ఎ స్మైల్' కార్యక్రమంలో అనారోగ్య బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూత..

బలగం టీవీ, సిరిసిల్ల:



'గిఫ్ట్ ఎ స్మైల్' సేవా కార్యక్రమంలో భాగంగా సిరిసిల్ల పట్టణంలోని బి.వై.నగర్ 34వ వార్డుకు చెందిన కుడిక్యాల సతీష్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మాజీ కౌన్సిలర్ దార లావణ్య–అశోక్ దంపతులు ఆయన కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా వైద్య చికిత్స ఖర్చుల నిమిత్తం రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందజేసి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబానికి అవసరమైన ప్రతి సహకారం అందించాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా దార లావణ్య అశోక్ మాట్లాడుతూ.. బి.ఆర్.ఎస్. వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) గారి స్ఫూర్తితో ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలవడమే తమ లక్ష్యమని తెలిపారు. సమాజంలో ఆపదలో ఉన్న వారికి చేయూత అందించే ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా నిరంతరం కొనసాగిస్తామని పేర్కొన్నారు.



## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**ఏడుగురు పై కేసు నమోదు...**

బలగం టీవీ , ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామంలోని ఓ ఇంటిలో పేకాట (జూదం) నిర్వహిస్తున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు సోమవారం రాత్రి సుమారు 12.00 గంటలకు హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ తన సిబ్బందితో కలిసి ఆకస్మిక దాడి నిర్వహించారు. దాడి సమయంలో ఏడుగురు వ్యక్తులు ప్లేయింగ్ కార్డులతో జూదం ఆడుతూ ఉండగా వారిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి ప్లేయింగ్ కార్డులు మరియు 4,050 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. నిందితులను పోలీస్ స్టేషన్‌కు తరలించి, వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ తెలిపారు.



## మటన్ సెంటర్ నిర్వాహకులకు నోటీసులు జారీ

బలగం టీవీ, ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో నిర్వహిస్తున్న కొన్ని మటన్ సెంటర్లలో పరిశుభ్రతా లోపాలు, వ్యర్థాల నిర్వహణలో నిర్లక్ష్యం, ప్రజారోగ్యానికి భంగం కలిగించే పరిస్థితులపై దృష్టి సారించిన సంబంధిత అధికారులు మటన్ షాప్ నిర్వాహకులకు నోటీసులు జారీ చేశారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని పలు మటన్ సెంటర్లను అధికారులు తనిఖీ చేసి, నిబంధనలు పాటించని నిర్వాహకులకు నోటీసులు జారీ చేశారు. పరిశుభ్రత పాటించడం, వ్యర్థాలను సక్రమంగా నిర్వహించడం, లైసెన్సులు మరియు ఆరోగ్య సంబంధిత నిబంధనలు తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. నిర్దేశించిన గడువులో లోపాలను సరిదిద్దకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు.

# ఏటీసీల తో యువతకు ప్రపంచ స్థాయి ఉపాధి అవకాశాలు..

**జర్మన్ భాషా శిక్షణతో విదేశీ ఉద్యోగాలు**
**డ్రోన్, ఏఐ కోర్సులకు ప్రాధాన్యం..**
**త్వరలో కొత్త పెన్షన్లపై సీఎం ప్రకటన..**
**మంత్రి వివేక్ వెంకటస్వామి**

బలగం టీవీ, వేములవాడ :

అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల (ఏటీసీ) ద్వారా యువతకు ఆధునిక నైపుణ్యాలు అందించి దేశీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉపాధి అవకాశాలు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాలు, గనులు, భూగర్భ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు .మంగళవారం

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాలు, గనులు, భూగర్భ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి,ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌తో కలిసి రూ.45 కోట్ల వ్యయంతో నిర్మించనున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) భవన నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులతో రూ.40 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

మంత్రి వివేక్ వెంకటస్వామికి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె, ప్రజాప్రతినిధులు, అధికారులు ఘన స్వాగతం పలికారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి.. కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ గీతం జయ జయహే తెలంగాణ వినిపించారు.ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు.ఈ నెల 15వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూతన పెన్షన్లకు సంబంధించిన కీలక ప్రకటన చేయనున్నట్లు తెలిపారు . తెలంగాణలో రూ. 4000 వేల కోట్లతో 65 అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామని, ఐటీఐలను రాష్ట్ర ప్రభుత్వం ఆధునీకరిస్తోందన్నారు. రెండున్నరేళ్లలో లక్ష ఉద్యోగ అవకాశాలు కల్పించామని, ఏటీసీ విద్యార్థులకు నెలకు రూ.2 వేల స్టైపెండ్ అందిస్తున్నామని తెలిపారు.జర్మనీ, జపాన్ వంటి దేశాల్లో ఉపాధి అవకాశాలను దృష్టిలో పెట్టుకొని విదేశీ భాషల శిక్షణ అందిస్తున్నామని, రుద్రంగికి జర్మన్ భాషా శిక్షకుడిని పంపించి



100 మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు . వ్యవసాయంలో డ్రోన్ టెక్నాలజీ ఉపయోగ పడే విధంగా ఏటీసీల్లో నూతన కోర్సులు ప్రవేశ పెడతామని తెలిపారు.ప్రజా ప్రభుత్వం విద్య, వైద్యం, ఉపాధి, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి కలెక్టర్లు, ఎస్పీలుగా ఎదగాలని అన్నారు .

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. రుద్రంగిలో 1986లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటై విద్యాభివృద్ధికి దోహదపడిందన్నారు. మూడపల్లిలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని,

స్కూల్ లో 2500 మంది విద్యార్థులు చదివే అవకాశం ఉందని అన్నారు . అభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యులను చేస్తున్నామని తెలిపారు. పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ రోడ్లు అభివృద్ధి చేయిస్తున్నామని, విద్యుత్ సబ్ స్టేషన్లు ఏర్పాటు చేయించామని,త్వరలో హ్యామ్ ద్వారా వివిధ రోడ్లు అభివృద్ధి చేస్తామని అన్నారు . కలికోట సూరమ్మ ప్రాజెక్టు కోసం రూ.45 కోట్ల భూసేకరణ చేపట్టామని తెలిపారు. ఆయా పనులు పురోగతిలో ఉన్నాయని అన్నారు .వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారని, ఆలయ విస్తీర్ణం పెరుగుతుందని, ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న వేములవాడ రోడ్డు విస్తరణ పనులు కొనసాగుతున్నాయని, మూలవాగుపై రెండో వంతెన నిర్మాణం తుది దశకు చేరుకుందని అన్నారు .ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, రైతు రుణమాఫీ వంటి సంక్షేమ పథకాలను ప్రజా ప్రభుత్వం పక్కగా అమలు చేస్తోందన్నారు. రుద్రంగి ఏటీసీలో 288 మంది విద్యార్థులు ఏడు కోర్సుల్లో శిక్షణ పొందే అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. మర్రిపల్లిలో రైతు విజ్ఞాన కేంద్రం, ఆధునిక గోశాల కోసం చెరో 40 ఎకరాలు కేటాయించినట్లు అన్నారు .

**పరిశ్రమలకు ఉపయోగపడే శిక్షణ**

ఏటీసీల ద్వారా ప్రస్తుత పరిశ్రమలకు ఉపయోగపడే శిక్షణ ఇస్తారని కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ప్రత్యేక చొరవతో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు ఏర్పాటు అవుతున్నాయని, ప్రస్తుత మార్కెట్ డిమాండ్ అవసరమైన కోర్సులు రూపొందించారని తెలిపారు. ఏటీసీల్లో ఏడు కోర్సులు అందుబాటులో ఉంటాయని అన్నారు . ఏఐ, డ్రోన్ టెక్నాలజీ, ఇతర ఆధునిక కోర్సులలో శిక్షణ అందించి.. ఉపాధి అవకాశాలు కూడా వస్తాయని తెలిపారు. నియోజకవర్గంలోని యువత సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. స్థానిక ఏటీసీ కేంద్రం ఈ ప్రాంతం వారికి చాలా కీలకమని అన్నారు .

ఈ కార్యక్రమంలో ఉపాధి కల్పన అండ్ శిక్షణ శాఖ డైరెక్టర్ నిర్మల క్రాంతి వెస్లీ,ఎస్పీ మహేష్ బి గితే,

మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకుల తిరుపతి, ఆత్మ కమిటీ డివిజన్ చైర్మన్ ముకుంద రెడ్డి, ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, డీఎస్పీ శ్రీనివాసులు, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసాచారి, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, మైనింగ్ శాఖ ఏడీ క్రాంతి, తహసీల్దార్ పుష్పలత, ఎంపీడీఓ నటరాజ్, సర్పంచ్ గండి నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# డెలివరీ అయిన గంటలో తల్లి వద్దకు బిడ్డను చేర్చాలి..



**- కలెక్టర్ గరిమ అగ్రవాల్**

బలగం టీవీ,రాజన్న సిరిసిల్ల:

డెలివరీ అయిన మొదటి గంటలోనే బిడ్డకు పాలు ఇవ్వాలని, మొదటి ఆరు నెలలు బిడ్డకు తల్లి పాలే ఇవ్వాలని,తల్లి పాలలోనే బిడ్డకు కావలసిన అన్ని పోషకాలు ఉంటాయని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.ప్రపంచ తల్లి పాల వారోత్సవాలను ఆగస్టు 01 నుంచి 07 వ తేదీ వరకు కొనసాగుతుండగా, రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ జనరల్ ఆస్పత్రిలో వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో మంగళవారం బాలింతలకు నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై ప్రారంభించారు.

ఈ సందర్భంగా సిరిసిల్ల నర్సింగ్ కళాశాల విద్యార్థులు తల్లి పాల ప్రాముఖ్యత, పాలు ఇచ్చే విధానం, బాలింతలు తీసుకోవాల్సిన ఆహారం, పలు అనుమానాలు, అపోహలను వీడేలా నాటిక ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం పలువురు బాలింతలకు జిల్లా కలెక్టర్ పండ్లను పంపిణీ చేశారు. తల్లి పాల వారోత్సవాల సందర్భంగా రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు.

కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. బిడ్డ పుట్టిన తర్వాత తల్లి వద్దకు చేర్చాలని, తల్లి పాలు ఇవ్వడంతో బాలింతకు అలాగే బిడ్డ ఆరోగ్యానికి మేలు చేస్తుందని అన్నారు . పాలు పిల్లల ఎదుగుదల, బరువు పెరిగేందుకు ఉపయోగపడుతాయని తెలిపారు. దీంతో బాలింతలు కొన్ని రకాల క్యాన్సర్ల నుంచి రక్షణ పొందవచ్చని పేర్కొన్నారు. వైద్యుల సూచన మేరకు బాలింతలు ఆహారం తీసుకోవాలని,బాలింతలు పోషకాహారం, డ్రై ఫ్రూట్, తినాలని, పుట్టిన బిడ్డకు పాలు ఎలా ఇవ్వాలో శిక్షణ ఇవ్వాలని వైద్యులు, సిబ్బందిని ఆదేశించారు. తల్లిపాల వారోత్సవాలు జిల్లావ్యాప్తంగా అన్ని కేంద్రాల్లో కార్యక్రమాలు ప్రణాళిక ప్రకారం నిర్వహించాలని సూచించారు. ఆశ వర్కర్లు తమ పరిధిలోని బాలింతలను కలిసి.. ఆరోగ్య సంరక్షణ, పోషకాహారం, పాలు ఇవ్వడం మందులు క్రమం తప్పకుండా తీసుకోవడంపై అవగాహన కల్పిస్తూ.. అందుబాటులో ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, జీజీహెచ్ సూపరిండెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, తహసీల్దార్ మహేష్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, వార్డు కౌన్సిలర్ నీరజ, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం.

**అంగన్వాడీ సూపర్వైజర్ రేణుక***

బలగం టీవీ, ఎల్లారెడ్డిపేట

తల్లిపాలు బిడ్డ ఆరోగ్యానికి అత్యంత శ్రేయస్కరమని, పుట్టిన వెంటనే శిశువుకు ముర్రుపాలు పట్టించడం వల్ల పిల్లలు ఆరోగ్యవంతంగా పెరుగుతారని అంగన్వాడీ సూపర్వైజర్ రేణుక అన్నారు. మంగళవారం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని కిషన్ దాస్‌పేట అంగన్వాడి కేంద్రంలో పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా తల్లిపాల మహోత్సవం, అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాలరాజు యాదవ్ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యవంతమైన పిల్లలు జన్మిస్తారని తెలిపారు.

అంగన్వాడి సూపర్వైజర్ రేణుక మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు అంగన్వాడి కేంద్రానికి వచ్చి అక్కడ అందించే పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఆమె పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శి బొల్లారపు కృష్ణ యాదవ్ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల కోసం ప్రభుత్వం అన్ని రకాల పౌష్టికాహార వస్తువులను అందిస్తున్నదని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వార్డు సభ్యులు లింగాపురం ఆంజనేయులు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం, సంక్షేమం కోసం ప్రభుత్వం పలు కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది, మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.

# తెలంగాణ జలసిరి పనులు వేగవంతం చేయాలి..

**ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలి..**
**-కలెక్టర్ గరిమ అగ్రవాల్**

బలగం టీవీ,రాజన్న సిరిసిల్ల:

జిల్లాలో తెలంగాణ జలసిరి కార్యక్రమం కింద నీటి సంరక్షణ పనులను పెద్ద ఎత్తున చేపట్టాలని, ప్రతి ప్రభుత్వ కార్యాలయం, విద్యాసంస్థ, ఇల్లు, భవనంలో తప్పనిసరిగా ఇంకుడు గుంతలు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు.

మంగళవారం ఎల్‌నినో ప్రభావం, ప్రత్యామ్నాయ పంటల సాగు, తెలంగాణ జలసిరి పనులు, ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై వ్యవసాయ, ఉద్యానవన, గ్రామీణాభివృద్ధి, హౌసింగ్ శాఖ అధికారులు, ఎంపీడీఓలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు.వ్యవసాయ అధికారులు రైతులను పప్పుధాన్యాలు, కూరగాయలు, ఆయిల్ పామ్, పండ్ల తోటలు, పట్టు పురుగుల పెంపకం వైపు ప్రోత్సహించాలని, అవసరమైన విత్తనాలు, మొక్కలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

తెలంగాణ జలసిరి కింద ప్రభుత్వ, ప్రైవేట్ బోర్‌వెల్ల రీచార్జ్ పనులు, పంట కుంటలు, ఊట కుంటల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, కొత్త భవనాలకు ఇంకుడు గుంతలు ఉంటేనే అనుమతులు ఇవ్వాలని స్పష్టం చేశారు. వర్షపు నీటిని సంరక్షించడం ద్వారా భూగర్భ జలాల పెరుగుదలకు దోహదపడుతుందని తెలిపారు.అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిని సమీక్షించిన



కలెక్టర్, మొదటి దశ ఇళ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేయడంతో పాటు, రెండో దశ లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలని ఆదేశించారు. ప్రతి ఇంటి నిర్మాణ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు.

టెలీకాన్ఫరెన్స్‌లో హౌసింగ్ పీడీ వెంకట మాధవరావు, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా పంచాయతీ అధికారి జయశీల తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఇల్లంతకుంటలో ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు



**తల్లిపాలతోనె**
**శిశువు కు సంపూర్ణ ఆరోగ్యం**
**ఇల్లంతకుంట సర్పంచ్ యం. రాజు**

బలగం, టీవీ ఇల్లంతకుంట

తెలంగాణలో ప్రతిఏటా ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు నిర్వహించే ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా నేడు ఇల్లంతకుంట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ICDS ఆధ్వర్యంలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ యం.రాజు మాట్లాడుతూ, పుట్టిన వెంటనే శిశువుకు తల్లిపాలు అందించడం ఎంతో ముఖ్యమని తెలిపారు. శిశువు పుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలు పట్టించడం ద్వారా అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని, పుట్టినప్పటి నుంచి మొదటి ఆరు నెలల వరకు శిశువుకు తల్లిపాలను మాత్రమే అందించాలని సూచించారు. తల్లిపాలలో శిశువు ఆరోగ్యకరమైన ఎదుగుదలకు అవసరమైన పోషకాలు సమృద్ధిగా ఉండటంతో పాటు, శిశువులో రోగనిరోధక శక్తిని పెంపొందించే గుణాలు ఉన్నాయని వివరించారు.

ఆరు నెలల అనంతరం తల్లిపాలతో పాటు శిశువు వయస్సుకు తగిన పోషకాహారాన్ని అందిస్తూ కనీసం రెండేళ్ల వరకు తల్లిపాలను కొనసాగించాలని సూచించారు. ప్రతి తల్లి తల్లిపాల ప్రాముఖ్యతను తెలుసుకొని తమ పిల్లలకు క్రమం తప్పకుండా తల్లిపాలు అందించాలని, కుటుంబ సభ్యులు కూడా తల్లులను ప్రోత్సహిస్తూ అవసరమైన సహకారం అందించాలని కోరారు.

గ్రామస్థాయిలో తల్లిపాల ప్రాముఖ్యతపై విస్తృతంగా అవగాహన కల్పించడం ద్వారా శిశువుల ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు ఆరోగ్యవంతమైన భవిష్యత్ తరాన్ని నిర్మించవచ్చని సర్పంచ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మూగు నాగరాజ్ శర్మ, వార్డు సభ్యులు రేగుల కార్తిక్, ఎర్రోజు దీపిక, మామిడి సుశీల, మామిడి శ్రీనివాస్, రాకం సుమన్, కొట్టే ప్రమీల, అంతటి శ్రీకాంత్ గౌడ్, కునబోయిన రఘు, డా.జీవన జ్యోతి (PHC), విమల (PHN), సుహాసిని (ANM), రహీమున్నీసా (BLO), అంగన్వాడీ టీచర్లు ఒగ్గు విజయ, బైరి అరుణ, కాసుపాక బాబాయి, మామిడి వందన, ఆశా వర్కర్లు, నాయకులు కొట్టె వెంకన్న, ఒగ్గు రమేష్, మ్యాకల మల్లేశం, జమల్, చంద్రం, యువజన సంఘాల నాయకులు మామిడి రాజేల్లం, ఒగ్గు మధు, సతీష్, అనిల్, నిఖిల్, అజయ్, సమీర్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

### గ్లాస్గోలో భారత్ హవా

# 38 పతకాలతో నాలుగో స్థానంలో నిలిచిన టీమిండియా



**– బాక్సింగ్‌లో రికార్డు స్థాయిలో 10 పతకాలు; పారా అథ్లెటిక్స్, జూడోలో అద్భుత ప్రదర్శన**

**– 2022 తో పోలిస్తే మెరుగైన పతకాల శాతం; వెయిట్‌లిఫ్టింగ్, బౌల్స్‌లో మిశ్రమ ఫలితాలు**

బలగం టీవీ, న్యూఢిల్లీ

ఇటీవలే ముగిసిన కామన్వెల్త్ గేమ్స్ 2026లో భారత అథ్లెట్లు ఘనమైన ప్రదర్శన కనబరిచారు. మొత్తం 122 మంది అథ్లెట్లతో బరిలోకి దిగిన భారత్, 38 పతకాలు (గుల్వీర్ సింగ్ 2 పతకాలు సహా) సాధించి ఓవరాల్ మెడల్స్ టాలీలో నాలుగో స్థానాన్ని కైవసం చేసుకుంది. 2022 బర్మింగ్‌హామ్ క్రీడలతో పోలిస్తే పతకాల సంఖ్య తగ్గినట్లు అనిపించినా, అథ్లెట్ల విజయాల శాతం (31%) మెరుగవ్వడం విశేషం.

భారత అథ్లెట్ల ప్రదర్శన ఆధారంగా 'ఈఎస్పీఎన్' (ESPN) ప్రముఖ క్రీడా విభాగాలకు గ్రేడింగ్ ఇచ్చింది. అందులో బాక్సింగ్, పారా అథ్లెటిక్స్ విభాగాలు అత్యుత్తమ ప్రదర్శనతో అగ్రస్థానంలో నిలిచాయి.

బాక్సింగ్ (A-): 10 పతకాలు (7 స్వర్ణాలు, 3 రజతాలు)

పారా అథ్లెటిక్స్ (A): 6 పతకాలు (11 మంది పోటీ పడగా 6 పతకాలు సాధించారు)

అథ్లెటిక్స్ (B+): 10 పతకాలు (తేజస్విన్ శంకర్ దశాథ్లాన్‌లో తొలి పతకం, గుల్వీర్ సింగ్ రికార్డు)

వెయిట్‌లిఫ్టింగ్ (C+): 8 పతకాలు (మీరాబాయి చాను స్వర్ణం)

జిమ్నాస్టిక్స్, స్విమ్మింగ్, సైక్లింగ్ (C/C-): తీవ్ర నిరాశ పరిచిన విభాగం

బాక్సింగ్, పారా అథ్లెటిక్స్‌లో సత్తా!

బాక్సింగ్‌లో జైస్మిన్ లంబోరియా, సాక్షి చౌదరి, సచిన్ సివాచ్‌లతో పాటు మొత్తం 7 మంది స్వర్ణ పతకాలతో మెరిశారు. పారా అథ్లెటిక్స్‌లో గృహహింసను జయించి స్వర్ణం గెలిచిన షర్మిలా ధంకార్ కథ అందరినీ ఆకట్టుకుంది. జూడోలో అస్మిత డే, హర్ష సింగ్ తొలిసారి కామన్వెల్త్‌లో భారత్‌కు స్వర్ణ పతకాలు అందించి చరిత్ర సృష్టించారు.

మరోవైపు బౌల్స్, వెయిట్‌లిఫ్టింగ్‌లలో అంచనాలు ఉన్నప్పటికీ ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాయి. డోపింగ్ నిషేధాలు, సాంకేతిక లోపాలు వెయిట్‌లిఫ్టింగ్, జూడో విభాగాల పై ప్రభావం చూపాయి. ఏది ఏమైనా పరిమిత బృందంతో వెళ్లిన భారత్ గ్లాస్గో వేదికగా గర్వించదగ్గ ప్రదర్శన చేసిందని క్రీడా విశ్లేషకులు కొనియాడారు.



## కుంబ్లే, కోహ్లీ విభేదాల వల్లే కోచ్ రేసులోకి వచ్చా

**– నేను కోరిన సపోర్ట్ స్టాఫ్ ఇవ్వకపోవడంతోనే బాధ్యతలు చేపట్టలేదని వెల్లడి**

**వీరేంద్ర సెహ్వాగ్**

**బలగం టీవీ, న్యూఢిల్లీ**

భారత క్రికెట్ జట్టు మాజీ హెడ్ కోచ్ అనిల్ కుంబ్లే నిష్క్రమణ, ఆ తర్వాత చోటుచేసుకున్న హెడ్ కోచ్ ఎంపిక వివాదంపై మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ ఇన్నాళ్లకు నోరు విప్పారు. నాటి కెప్టెన్ విరాట్ కోహ్లీ, బీసీసీఐ మాజీ కార్యదర్శి అమితాబ్ చౌదరిల ఒత్తిడి వల్లే తాను కోచ్ పదవికి దరఖాస్తు చేసుకున్నట్లు సంచలన విషయాలు వెల్లడించారు.

2017 ఛాంపియన్స్ ట్రోఫీ సమయంలో అప్పటి కెప్టెన్ విరాట్ కోహ్లీ, హెడ్ కోచ్ అనిల్ కుంబ్లే మధ్య తీవ్ర విభేదాలు తలెత్తడంతో కుంబ్లే కాంట్రాక్ట్‌ను పొడిగించేందుకు బీసీసీఐ మొగ్గు చూపలేదు. ఈ క్రమంలో నూతన కోచ్ నియామకానికి బీసీసీఐ దరఖాస్తులు ఆహ్వానించగా, ఆఖరి నిమిషంలో సెహ్వాగ్ రేసులోకి రావడం అప్పట్లో పెద్ద మిస్టరీగా మారింది. తాజాగా ఓ కార్యక్రమంలో మాట్లాడిన సెహ్వాగ్, ఆ రోజు ఏం జరిగిందో క్లారిటీ ఇచ్చారు.

సెహ్వాగ్ మాటల్లోనే..."విరాట్ కోహ్లీ, అమితాబ్ చౌదరి నన్ను స్వయంగా సంప్రదించకపోతే నేను అస్సలు దరఖాస్తు చేసేవాడిని కాదు. కుంబ్లే, కోహ్లీల మధ్య సంబంధాలు బాగులేవని, జట్టు బాధ్యతలు తీసుకోవాలని వారు నన్ను కోరారు."

సపోర్ట్ స్టాఫ్ ఇవ్వకపోవడంతోనే వెనక్కి!

కోచ్ పదవికి తాను కొన్ని షరతులు విధించినట్లు సెహ్వాగ్ తెలిపారు. "నేను హెడ్ కోచ్‌గా ఎంపికైతే అసిస్టెంట్, బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ కోచ్‌లతో పాటు ఫిజియో, ట్రైనర్లను నా ఇష్టప్రకారమే ఎంపిక చేసుకుంటానని స్పష్టం చేశాను. కానీ, నాకు నచ్చిన సపోర్ట్ స్టాఫ్‌ను నియమించుకునే స్వేచ్ఛను బీసీసీఐ ఇవ్వలేదు. అందుకే నేను ఆ బాధ్యతలను స్వీకరించలేదు" అని సెహ్వాగ్ వివరించారు. కాగా, ఆ సమయంలో సెహ్వాగ్ దరఖాస్తు చేసుకున్నప్పటికీ బీసీసీఐ క్రికెట్ సలహా కమిటీ రవిశాస్త్రి వైపే మొగ్గు చూపిన సంగతి తెలిసిందే. ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో పాకిస్థాన్ చేతిలో భారత్ ఓటమి పాలైన అనంతరం కుంబ్లే తన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది.

# కమ్‌బ్యాక్ వార్తలను తోసిపుచ్చిన బెన్ స్టోక్స్

**– 2027 యాషెస్ రేసులో లేనని స్పష్టం చేసిన స్టోక్స్**

**– భవిష్యత్తులో ఇంగ్లాండ్ జాతీయ జట్టుకు కోచ్‌గా వ్యవహరించాలనేదే నా కోరిక**

**బలగం టీవీ, న్యూఢిల్లీ**

ఇంగ్లాండ్ జట్టు మాజీ ఆల్‌రౌండర్, స్టార్ క్రికెటర్ బెన్ స్టోక్స్ తన ఆకస్మిక రిటైర్మెంట్‌పై తొలిసారి నోరు విప్పారు. సమీప భవిష్యత్తులో కానీ, ముఖ్యంగా 2027 యాషెస్ సిరీస్‌కు ముందు కానీ తాను రిటైర్మెంట్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని మళ్లీ మైదానంలోకి దిగే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. అయితే, భవిష్యత్తులో ఇంగ్లాండ్ జాతీయ జట్టుకు హెడ్ కోచ్‌గా వ్యవహరించాలనే బలమైన కోరిక తనకు ఉందని వెల్లడించారు.

మాజీ క్రికెటర్లు స్టువర్ట్ బ్రాడ్, జోస్ బట్లర్ నిర్వహించిన పాడ్‌కాస్ట్‌లో స్టోక్స్ పాల్గొని పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. రీ-ఎంట్రీ ఇచ్చే అవకాశం ఉందని ఈసీబీ (ECB) మేనేజింగ్ డైరెక్టర్ రాబ్ కీ చేసిన వ్యాఖ్యలను ఆయన పూర్తిగా తోసిపుచ్చారు.

బెన్ స్టోక్స్ కామెంట్స్...

"నేను మళ్లీ ఇంగ్లాండ్ తరఫున ఆడే ప్రసక్తే లేదు. ప్రస్తుతం లెవెల్-3 కోచింగ్ అర్హత కోసం కృషి చేస్తున్నాను. భవిష్యత్తులో ఇంగ్లాండ్ జట్టుకు కోచ్‌గా వ్యవహరించే అవకాశం వస్తే కచ్చితంగా బాధ్యతలు స్వీకరిస్తాను."

కెప్టెన్‌గా ఉంటేనే ఆడతా!

తనకు ప్రస్తుతం 35 ఏళ్ల వయసని, ఒకవేళ ఆటగాడిగా జట్టులోకి వచ్చినా కెప్టెన్సీ లేకపోతే కొనసాగడం కష్టమని స్టోక్స్ వ్యాఖ్యానించారు. హ్యారీ బ్రూక్ స్థానంలో జో రూట్‌ను తిరిగి టెస్టు కెప్టెన్‌గా నియమించడంపై ఆశ్చర్యం వ్యక్తం చేసిన ఆయన, రూట్-స్టీఫెన్ ఫ్లెమింగ్‌ల కాంబినేషన్ బాగుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

'తాగుడు సంస్కృతి'పై స్పందన:

ఇంగ్లాండ్ జట్టులో మద్యం సేవించడం వ్యసనంగా మారిందా? అని స్టువర్ట్ బ్రాడ్ అడిగిన ప్రశ్నకు



స్టోక్స్ స్పందిస్తూ.. క్రికెట్ క్రీడలోనే మొదటి నుంచీ డ్రింకింగ్ కల్చర్ ఉందన్నారు. ఇది కేవలం ఇంగ్లాండ్ ఆటగాళ్లకే పరిమితం కాదని, అన్ని జట్ల ఆటగాళ్లలోనూ ఉందని వ్యాఖ్యానించారు.

కాగా, న్యూజిలాండ్‌తో సిరీస్ సందర్భంగా లండన్‌లోని ఓ పబ్ బయట రగ్బీ ప్లేయర్‌తో గొడవపడి సస్పెన్షన్‌కు గురైన స్టోక్స్, ఆ తర్వాతి టెస్టు ఆడి అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే.



## అజింక్యకు దక్కాల్సిన గుర్తింపు దక్కలేదు

**– కెప్టెన్‌గా అద్భుత రికార్డు ఉన్నా నిరాదరణే ఎదురైంది**

**– 2021 ఆస్ట్రేలియా పర్యటనలో యంగ్ టీమ్‌తో రహానే సాధించిన విజయం చారిత్రాత్మకం**

**సునీల్ గవాస్కర్**

**బలగం టీవీ, ముంబై**

ఇటీవలే అన్ని ఫార్మాట్ల అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన భారత మాజీ మిడిలార్డర్ బ్యాటర్ అజింక్య రహానేపై క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ ప్రశంసల జల్లు కురిపించారు. రహానేను భారత క్రికెట్‌లో 'అజాత శత్రువు'గా అభివర్ణించిన గవాస్కర్.. కెరీర్‌లో అత్యంత నిస్వార్థంగా ఆడి, సగర్వంగా నిష్క్రమించాడని కొనియాడారు. అయితే భారత క్రికెట్‌లో రాహుల్ ద్రవిడ్ తరహాలోనే రహానే నాయకత్వానికి, ఆటకు కూడా రావాల్సినంత గుర్తింపు దక్కలేదని, అతని పట్ల కొంత అన్యాయమే జరిగిందని గవాస్కర్ అభిప్రాయపడ్డారు.

సునీల్ గవాస్కర్ కామెంట్స్... "ఆటలో ఒక్క శత్రువు కూడా లేని క్రికెటర్లు నా దృష్టిలో అరడజను కంటే తక్కువ మందే ఉన్నారు. వారిలో రహానే ఒకడు. కెప్టెన్‌గా అద్భుత రికార్డు ఉన్నప్పటికీ అతనికి దక్కాల్సిన గుర్తింపు దక్కలేదు."

గబ్బా విజయం చారిత్రాత్మకం!

2021 ఆస్ట్రేలియా పర్యటనను గుర్తుచేసుకున్న గవాస్కర్.. అడిలైడ్ టెస్టులో 36 పరుగులకే ఆలౌటై తీవ్ర విమర్శలు ఎదుర్కొన్న వేళ, సీనియర్లు లేకపోయినా కుర్రాళ్లతో రహానే జట్టును నడిపించిన తీరు అద్భుతమని కొనియాడారు. ఆస్ట్రేలియా కంచుకోట గబ్బా మైదానంలో చారిత్రక విజయాన్ని అందించి సిరీస్‌ను భారత్‌కు అందించడం రహానే నాయకత్వ పటిమకు నిదర్శనమని చెప్పారు. కాగా, రహానే భారత్‌కు ప్రాతినిధ్యం వహించిన 6 టెస్టుల్లో 4 విజయాలు సాధించగా, ఒక్క మ్యాచ్‌లోనూ ఓడిపోకపోవడం విశేషం. సగర్వంగా ఆట నుంచి వైదొలిగిన రహానేపై అభిమానులు, క్రికెట్ ప్రముఖులు అభినందనలు తెలుపుతున్నారు.

# ఎల్పీఎల్ టీమ్ 'జాఫ్నా' కో-ఓనర్‌గా జహీర్ ఖాన్!



**లంకా ప్రీమియర్ లీగ్‌లోకి అడుగుపెట్టిన భారత మాజీ పేసర్**

**– స్వీడన్ క్రీడా సంస్థ 'యాంకర్ స్పోర్ట్స్' హస్తగతమైన జాఫ్నా ఫ్రాంచైజీ**

**– 'యాంకర్ జాఫ్నా కింగ్స్'గా మారిన లీగ్ అత్యంత విజయవంతమైన జట్టు నామకరణం**

**బలగం టీవీ, న్యూఢిల్లీ**

లండన్, కారైకాల్ మొదలుకొని ప్రపంచవ్యాప్తంగా లీగ్ క్రికెట్ విస్తరిస్తున్న వేళ.. లంకా ప్రీమియర్ లీగ్ (LPL) లోకి భారత మాజీ దిగ్గజ పేసర్ జహీర్ ఖాన్ యజమానిగా అడుగుపెట్టారు. ఎల్పీఎల్ లోని అత్యంత విజయవంతమైన ఫ్రాంచైజీ అయిన 'జాఫ్నా'ను స్టాక్‌హోమ్ (స్వీడన్) వేదికగా పనిచేసే అంతర్జాతీయ క్రీడా సంస్థ 'యాంకర్ స్పోర్ట్స్ ఏబీ' కొనుగోలు చేసింది. ఈ సంస్థలో జహీర్ ఖాన్ భాగస్వామిగా (కో-ఓనర్) వ్యవహరిస్తున్నారు.

యాజమాన్య మార్పిడి అనంతరం ఈ ఫ్రాంచైజీ పేరును 'యాంకర్ జాఫ్నా కింగ్స్'గా అధికారికంగా రీబ్రాండ్ చేశారు. యాంకర్ స్పోర్ట్స్ అధినేత నాగేంద్ర సిద్ధౌతమ్‌తో కలిసి జహీర్ ఖాన్ ఈ జట్టు బాధ్యతలను స్వీకరించారు. కాగా, ఎల్పీఎల్ 6 ఏళ్ల చరిత్రలో జాఫ్నా జట్టు నాలుగు సార్లు ఛాంపియన్‌గా నిలిచి రికార్డు సృష్టించింది. ప్రస్తుతం కూడా పాయింట్ల పట్టికలో టాప్-2లో కొనసాగుతోంది.

జహీర్ ఖాన్ కామెంట్స్...

"శ్రీలంక క్రికెటర్లలో ఉన్న ప్రతిభ, వైవిధ్యమైన బౌలింగ్ నైపుణ్యాలు నన్ను ఎప్పుడూ ఆకట్టుకుంటాయి. శ్రీలంకతో నాకు ఎన్నో మధురజ్ఞాపకాలు ఉన్నాయి. ఇప్పుడు ఎల్పీఎల్‌లో యాంకర్ జాఫ్నా కింగ్స్ యజమానిగా భాగస్వామ్యం కావడం చాలా సంతోషంగా ఉంది."

జహీర్ ఖాన్ లాంటి అంతర్జాతీయ స్థాయి దిగ్గజం లీగ్‌లోకి రావడం వల్ల శ్రీలంక యువ ఆటగాళ్లకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని, ఆయన అనుభవం ఆటగాళ్లకు మార్గదర్శకంగా నిలుస్తుందని ఎల్పీఎల్ టోర్నమెంట్ డైరెక్టర్ సమంత దొడన్‌వేల హర్షం వ్యక్తం చేశారు.

## తీరిన కాంట్రాక్ట్..

**టీమిండియా అసిస్టెంట్, ఫీల్డింగ్ కోచ్‌లకు సాగనంపు**

**– శ్రీలంక పర్యటనకు ముందే ఇద్దరు సహాయక కోచ్‌ల సేవలకు ఎండ్ కార్డ్**

**– భారత జట్టు విజయాల్లో వీరి కృషి కీలకమంటూ 'ఎక్స్' వేదికగా ఆకాంక్షించిన బోర్డు**

**బలగం టీవీ, ముంబై**




భారత క్రికెట్ జట్టుకు విశేష సేవలందించిన అసిస్టెంట్ కోచ్ రియాన్ టెన్ డస్చేట్, ఫీల్డింగ్ కోచ్ టి.దిలీప్‌లకు భారత క్రికెట్ నియంత్రణ మండలి వీడ్కోలు పలికింది. వీరి కాంట్రాక్ట్ ముగియడంతో దానిని పొడిగించని బోర్డు, భవిష్యత్‌లో వారు చేపట్టబోయే బాధ్యతల్లో విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది.

టీమిండియా శ్రీలంక పర్యటనకు వెళ్తున్న తరుణంలోనే ఈ ఇద్దరు కోచ్‌ల సేవలకు తెరపడింది. ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనల్లో ఓటమి అనంతరం హెడ్ కోచ్ గౌతం గంభీర్ ఏరికోరి తెచ్చుకున్న అసిస్టెంట్ కోచ్ డస్చేట్ తన రాజీనామా లేఖను సమర్పించగా, మంగళవారం బీసీసీఐ దానిని ఆమోదించింది. ఇదే సమయంలో ఫీల్డింగ్ కోచ్‌గా సుదీర్ఘ సేవలు అందించిన టి.దిలీప్ కాంట్రాక్ట్ కాలపరిమితి కూడా ముగియడంతో ఇద్దరినీ సాగనంపింది.

బీసీసీఐ ప్రకటన...

"టీమిండియాకు విశేష సేవలందించిన రియాన్ డస్చేట్, టి.దిలీప్‌లకు ధన్యవాదాలు. భారత జట్టు సాధించిన విజయాల్లో మీ అంకితభావం, వృత్తిపరమైన నైపుణ్యం, నిరంతర శ్రమ కీలక పాత్ర పోషించాయి." బోర్డు నిర్ణయంతో టీమిండియాతో డస్చేట్, దిలీప్‌లకు ఉన్న అనుబంధం ముగిసినట్లయింది. కాగా, శ్రీలంక పర్యటన నేపథ్యంలో భారత జట్టు త్వరలోనే నూతన సపోర్ట్ స్టాఫ్‌ను నియమించుకోనుంది.

## కోచింగ్ శైలిపై మనసు విప్పిన టీమిండియా వెటరన్ పేసర్ మహమ్మద్ షమీ

**– గంభీర్ పర్యవేక్షణలో ఎక్కువ ఆడలేదు; ఆటగాళ్లకు శాస్త్రి పూర్తి స్వేచ్ఛనిచ్చేవారన్న షమీ**

**– చీఫ్ సెలెక్టర్ సూచనల వేళ ఐసీసీ ఈవెంట్లు మిస్సవ్వడంపై సీనియర్ పేసర్ ఆవేదన**

**బలగం టీవీ, న్యూఢిల్లీ**



భారత క్రికెట్ జట్టు వెటరన్ వేగవంతమైన బౌలర్ మహమ్మద్ షమీ తన కెరీర్‌లో అత్యుత్తమ కోచ్ ఎవరో వెల్లడించారు. గౌతమ్ గంభీర్, రాహుల్ ద్రవిడ్, అనిల్ కుంబ్లే, రవిశాస్త్రిలలో తన ఫేవరేట్ కోచ్‌గా రవిశాస్త్రిని ఎంచుకున్నాడు. ఆటగాళ్లకు ఆయన ఇచ్చే స్వేచ్ఛ, జట్టులో నింపే దూకుడు వల్లే తాను ఆయన హయాంలో అత్యుత్తమ ప్రదర్శన చేయగలిగానని షమీ పేర్కొన్నాడు.

ఇటీవల ఓ ప్రముఖ ఇంటర్వ్యూలో మాట్లాడిన షమీ.. గంభీర్ పర్యవేక్షణలో తాను ఎక్కువ మ్యాచ్‌లు ఆడలేదని, రాహుల్, అనిల్, రవిశాస్త్రిల హయాంలోనే మెరుగైన క్రికెట్ ఆడానని తెలిపాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 తర్వాత షమీకి టీమిండియాలో చోటు దక్కకపోవడం, యువ పేసర్లకే ప్రాధాన్యమిస్తామని చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ స్పష్టం చేసిన నేపథ్యంలో షమీ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

మహమ్మద్ షమీ మాటల్లోనే...

"కోచ్‌లను పోల్చడం కష్టమే. కానీ రవి భాయ్ ఆటగాళ్లకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చేవారు. ప్రతి మ్యాచ్ గెలవడానికే ఆడుతున్నామనే భావన ఆయన తెచ్చే దూకుడు వల్ల కలిగేది. ఆయన కోచింగ్‌ను బాగా ఎంజాయ్ చేశాను."

2023 ప్రపంచకప్ గెలవలేదన్న బాధ ఉంది!

2023 వన్డే ప్రపంచకప్ విశేషాలను గుర్తుచేసుకున్న షమీ.. ఆ టోర్నీ తనకు ఎప్పుడూ గుర్తుండిపోతుందని, అయితే టైటిల్ గెలవలేకపోయామన్న బాధ తన మైండ్‌లో అలాగే ఉండిపోయిందని ఆవేదన వ్యక్తం చేశాడు. కొన్ని ఐసీసీ ఈవెంట్లలో తాను మిస్సయిన మ్యాచ్‌లు కూడా ఆడి ఉంటే వికెట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉండేవాడినని వ్యాఖ్యానించాడు.

కాగా, దేశవాళీ క్రికెట్‌లో సత్తా చాటుతున్నప్పటికీ, 2027 ప్రపంచకప్ ప్రణాళికల దృష్ట్యా సీనియర్ పేసర్లు రిటైర్మెంట్ బాట పట్టడమే ఉత్తమమనే సంకేతాలను సెలెక్షన్ కమిటీ పరోక్షంగా ఇచ్చింది.

## జాతీయ జట్టులోకి పునరాగమనంపై స్పందించిన భువీ

**బలగం టీవీ, న్యూఢిల్లీ**



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (RCB) స్టార్ పేసర్, టీమిండియా వెటరన్ బౌలర్ భువనేశ్వర్ కుమార్ జాతీయ జట్టులోకి పునరాగమనంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత్ తరఫున మళ్లీ ఆడటంపై తనకు ఎలాంటి ఆలోచనలు లేవని, ప్రస్తుతం తన జీవితం ఎంతో ప్రశాంతంగా సాగిపోతోందని స్పష్టం చేశారు. 2022లో చివరిసారిగా జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన భువీ, ఇటీవల ఆర్‌సీబీ వరుసగా రెండోసారి విజేతగా నిలవడంలో కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే.

ప్రస్తుతం ఐపీఎల్, దేశవాళీ క్రికెట్ ఆడుతున్న 36 ఏళ్ల భువనేశ్వర్ కుమార్.. మీడియా సమావేశంలో జాతీయ జట్టు ఎంపికపై మాట్లాడారు. టీమిండియాకు ఆడాలనే ఒత్తిడి తనపై ఏమాత్రం లేదని వ్యాఖ్యానించారు.

భువనేశ్వర్ కుమార్ మాటల్లోనే...

"నేను ఇప్పటికే భారత జట్టుకు ఆడాను. కొత్తగా నిరూపించుకోవడానికి లేదా ప్రత్యేకంగా సాధించాల్సింది ఏమీ లేదు. మళ్లీ అవకాశం వస్తే సంతోషిస్తాను. నా ఎంపిక జరగకపోవడంపై ఎలాంటి బాధ లేదా విచారం లేదు."

విదేశాల్లో భారత్ విజయాలకు విరాట్, రవిశాస్త్రులే కారణం!

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (IPL) యంగ్ బౌలర్లకు అద్భుత వేదికగా మారిందని కొనియాడిన భువీ, విదేశీ పిచ్‌లపై భారత్ సాధించిన టెస్టు విజయాల్లో మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ, మాజీ కోచ్ రవిశాస్త్రి పాత్ర అత్యంత కీలకమని కొనియాడారు.

కాగా, ఐపీఎల్ చరిత్రలోనే 200లకు పైగా మ్యాచ్‌లు ఆడి, 200 వికెట్ల మైలురాయిని అందుకున్న తొలి భారత ఫాస్ట్ బౌలర్‌గా భువనేశ్వర్ కుమార్ సరికొత్త చరిత్ర సృష్టించిన సంగతి తెలిసిందే.

## సింధుకు 9వ సీడ్!

**– ఈ నెల 17 నుంచి ఢిల్లీ వేదికగా ఆరంభం కానున్న బీడబ్ల్యూఎఫ్ టోర్నీ**

**బలగం టీవీ, ముంబై**

సొంతగడ్డపై జరగనున్న ప్రతిష్టాత్మక బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ చాంపియన్‌షిప్స్ పోరుకు భారత బ్యాడ్మింటన్ బృందం సిద్ధమైంది. ఈ నెల 17 నుంచి ఢిల్లీ వేదికగా ప్రారంభం కానున్న ఈ మెగా టోర్నీలో భారత స్టార్ షట్లర్, తెలుగమ్మాయి పీవీ సింధు 9వ సీడ్‌గా బరిలోకి దిగనుంది. మంగళవారం నిర్వహించిన అధికారిక డ్రాలో నిర్వాహకులు ప్లేయర్ల సీడింగ్స్‌ను ప్రకటించారు.పురుషుల డబుల్స్ విభాగంలో భారత్‌కు చెందిన ప్రముఖ జోడీ సాత్విక్ సాయిరాజ్ - చిరాగ్ శెట్టి 5వ సీడ్‌ను దక్కించుకోగా, పురుషుల సింగిల్స్‌లో లక్ష్యసేన్ 14వ సీడ్‌గా పోటీ పడనున్నాడు. అలాగే మిక్స్‌డ్ డబుల్స్‌లో ధృవ్ - తనీష్టా జోడీకి 15వ సీడ్ దక్కింది.

టోర్నీ ముఖ్యాంశాలు:

విమెన్స్ సింగిల్స్: పీవీ సింధు (9వ సీడ్), అన్ సె యాంగ్ (సౌత్ కొరియా - టాప్ సీడ్)

మెన్స్ డబుల్స్: సాత్విక్-చిరాగ్ (5వ సీడ్)

మెన్స్ సింగిల్స్: లక్ష్యసేన్ (14వ సీడ్), షి యుకీ (చైనా - టాప్ సీడ్)

ఈ టోర్నమెంట్‌లో పురుషుల సింగిల్స్‌లో ప్రపంచ చాంపియన్ షి యుకీ (చైనా), మహిళల సింగిల్స్‌లో అన్ సె యాంగ్ (దక్షిణ కొరియా) టాప్ సీడ్స్‌గా తమ వేటను ప్రారంభించనున్నారు. సొంత అభిమానుల మధ్య జరుగుతున్న టోర్నీ కావడంతో భారత షట్లర్లు పతకాలే లక్ష్యంగా తుది సన్నాహకాల్లో మునిగితేలుతున్నారు.

# ఫౌజీ కోసం భారీ చార్మినార్ సెట్

### నిరంతరాయంగా షూటింగ్ కోసం ప్లాన్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న ప్రతిష్టాత్మక పీరియడ్ యాక్షన్ డ్రామా ఫౌజీ పై అభిమానుల్లో రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. దర్శకుడు హను రాఘవపూడి తెరకెక్కి స్తున్న ఈ భారీ చిత్రానికి సంబంధించిన తాజా అప్‌డేట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సినిమా చిత్రీకరణ కోసం హైదరాబా ద్‌లో భారీ స్థాయిలో చార్మినార్ సెట్ నిర్మిస్తుండటం ఇండస్ట్రీ లో హాట్ టాపిక్‌గా మారింది. సాధారణంగా చార్మినార్ నేపథ్యంలో సన్నివేశాలు చిత్రీకరించాలంటే పాతబస్తీ ప్రాంతాన్నే ఎంచుకుంటారు. అయితే 'ఫౌజీ' బృందం మాత్రం అందుకు భిన్నంగా నిర్ణయం తీసుకుంది. గచ్చిబౌలి-లింగంపల్లి ప్రధాన రహదారిలోని పాత అల్యూమి నియం ఫ్యాక్టరీ ప్రాంగణంలో అసలు చార్మినార్‌ను తలపించేలా భారీ సెట్‌ను ప్రత్యేకంగా నిర్మిస్తోంది. నిజమైన కట్టడాన్ని పోలి ఉండేలా అత్యంత నైపుణ్యంతో ఈ సెట్‌ను రూపొంది స్తున్నట్లు తెలుస్తోంది. ప్రభాస్‌కు ఉన్న అపారమైన అభిమానుల ఆదరణను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. పాతబస్తీలో షూటింగ్ నిర్వహిస్తే వేలాది మంది అభిమానులు అక్కడికి చేరుకునే అవకాశం ఉండటంతో ట్రాఫిక్ సమస్యలు, భద్రతా ఇబ్బందులు తలెత్తే అవకాశముందని చిత్రబృందం భావించింది. షూటింగ్ ఎలాంటి ఆటంకాలు లేకుండా సజావుగా సాగేందుకు ప్రత్యేకంగా ఈ భారీ సెట్‌ను నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది. తాజా సమాచారం ప్రకారం ఆగస్టు 3 నుంచి ప్రారంభమైన ఈ షెడ్యూల్ దాదాపు 25 రోజుల పాటు కొనసాగనుంది. ఈ షెడ్యూల్‌లో ప్రభాస్ కీలక సన్నివేశాల్లో పాల్గొననున్నారని సమాచారం. ఈ దశ పూర్తయిన తర్వాత సినిమా చిత్రీకరణ దాదాపు 90 శాతం పూర్తవుతుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. అనంతరం పోస్ట్ ప్రొడక్షన్ పనులను వేగంగా పూర్తి చేసి విడుదలకు సిద్ధం చేయాలని మేకర్స్ ప్రణాళికలు సిద్ధం చేశారు. మైత్రీ మూవీ మేకర్స్ అధినేత వై. రవిశంకర్ స్పందిస్తూ, ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే డిసెంబర్ 3న 'ఫౌజీ' ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుందని స్పష్టం చేశారు. దాదాపు రూ.700 కోట్ల భారీ బడ్జెట్‌తో మైత్రీ మూవీ మేకర్స్, టీ-సిరీస్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ఈ సినిమాతో ఇమాన్వి టాలీవుడ్‌కు కథానాయికగా పరిచయం కానుండగా, అనుపమ్ ఖేర్, మిథున్ చక్రవర్తి, జయప్రద వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. చారిత్రక నేపథ్యం, విజువల్ గ్రాండియర్, ప్రభాస్ స్టార్‌డమ్ కలయికతో 'ఫౌజీ' భారతీయ సినీ ప్రేక్షకులకు ఒక సరికొత్త అనుభూతిని అందించేందుకు సిద్ధమవుతోంది.




# CINEMA



## డీప్‌ఫేక్ ఫొటోలపై మృణాల్ ఆగ్రహం

### తక్షణం తొలగించకపోతే చర్యలు

కృత్రిమ మేధను దుర్వినియోగం చేసి సృష్టించే డీప్‌ఫేక్ ఫొటోలు సెలబ్రిటీలను ఇబ్బంది పెడుతూనే ఉన్నాయి. ఇప్పుడు నటి మృణాల్ ఠాకూర్ ఈ డీప్‌ఫేక్ బారిన పడ్డారు. ఇటీవల ఎక్స్‌లోని ఒక పేజ్‌లో మృణాల్ మార్ఫింగ్ ఫొటోలు కన్పించాయి. అవి క్షణాల్లో వైరల్‌గా మారాయి. తాజాగా వీటిపై నటి స్పందిస్తూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నా డీప్‌ఫేక్ ఫొటోలను క్రియేట్ చేసి వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం చట్టవిరుద్ధం. ఇలాంటి పనులు ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదు. తక్షణమే వాటిని తొలగించండి. లేదంటే న్యాయపరంగా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని మృణాల్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఇకపై ఈ ఫొటోలను ఎవరు షేర్ చేసినా.. వారిపై కూడా చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. గతంలో రష్మికతో పాటు పలువురు హీరోయిన్లు ఇలాంటి ఏఐ ఆధారిత డీప్‌ఫేక్ కంటెంట్ బారిన పడిన విషయం తెలిసిందే. ఈ కేసుల్లో కొందరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. నాటి ఫొటోలపై పలువురు ప్రముఖులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది అత్యంత హేయమైన చర్య అని అన్నారు. టెక్నాలజీ దుర్వినియోగం కాకుండా ఉండటానికి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# రామాయణపై అనుమానాలు ఉన్నాయి

### విడుదలకు ముందే చూపిస్తే మంచిది

నితీశ్ తివారీ దర్శకత్వంలో భారీ స్థాయిలో తెరకెక్కుతోన్న 'రామాయణ' చిత్రం విడుదలకు ముందే వివాదంలో చిక్కుకుంది. దిల్లీలోని శ్రీ రామ్‌లీలా మహాసంఘ్ అధ్యక్షుడు అర్జున్ కుమార్ ఈ సినిమాపై ఆందోళనను వ్యక్తం చేస్తూ.. చిత్ర బృందానికి లేఖ రాశారు. సినిమా విడుదలయ్యే ముందే తమకు చూపించాలని.. లేదంటే నిరసనలు ఎదుర్కొవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ చిత్రం హిందూ మత విశ్వాసాలను, మనోభావాలను దెబ్బతీసేలా ఉండకూడదనే ఉద్దేశంతో లేఖ రాస్తున్నట్లు అర్జున్ కుమార్ వివరించారు. టీజర్, ట్రైలర్ చూసిన తర్వాత తమకు కొన్ని విషయాల్లో అసంతృప్తి కలిగిందని ఆయన తెలిపారు. 'మేము ఈ సినిమాను స్వాగతిస్తున్నాం. లక్షలాది మంది ప్రజలు దీనిని చూడాలని కోరుకుంటున్నాం. రామ్‌లీలా కమిటీ సభ్యుల కోసం ఉచిత ప్రదర్శనలను కూడా ఏర్పాటు చేస్తాం. అయితే, ట్రైలర్ మాకు కొంత బాధ కలిగించింది. అందులో కొన్ని భావోద్వేగాలు సరిగ్గా లేవని మాకు అనిపించింది. అలాగే, నటీనటుల కాస్ట్యూమ్స్ కూడా కొన్ని సన్నివేశాల్లో ఆమోదయోగ్యంగా లేవు. అందుకే ఈ సినిమా విడుదలకు ముందు మాకు కచ్చితంగా చూపించాలని డిమాండ్ చేశారు. గతంలో వచ్చిన 'ఆదిపురుష్' సినిమాలోని కొన్ని సన్నివేశాల విషయంలో వచ్చిన వ్యతిరేకత నేపథ్యంలో.. ఈసారి ముందస్తు చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. 'రామాయణ' సినిమాలో కొన్ని సన్నివేశాలు/సంభాషణలు అభ్యంతరకరంగా ఉండే అవకాశం ఉందనే సమాచారం తమకు అందిందని, అందుకే ముందుగానే స్క్రీనింగ్ నిర్వహించి వాటిని తొలగించాలని కోరుతున్నట్లు చెప్పారు. ఒకవేళ తమ అభ్యర్థనను మేకర్స్ పట్టించుకోకుండా.. సినిమాలో అభ్యంతరకర అంశాలు ఉంటే థియేటర్లలో నిరసనలు చేపడుతామని అర్జున్ కుమార్ హెచ్చరించారు.



# సల్మాన్ రెమ్యూనరేషన్ ముఖ్యం కాదు

### మంచి సినిమా నిర్మించాలన్నదే లక్ష్యం

బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్, టాలెంటెడ్ డైరెక్టర్ వంశీ పైడిపల్లి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న తాజా సినిమాకు సంబంధించి వస్తున్న వార్తలపై మేకర్స్ క్లారిటీ ఇచ్చారు. ఈ చిత్రంలో నటించేందుకు సల్మాన్ ఖాన్ తన పారితోషికాన్ని భారీగా తగ్గించుకున్నారంటూ గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. అయితే ఆ వార్తలను సినిమా నిర్మాతలు తాజాగా ఖండించారు. ఆ ప్రచారమంతా పూర్తిగా నిరాధారమైనదని స్పష్టం చేశారు. ఇలాంటి ఊహాగానాలపై స్పందించడం కంటే, ప్రేక్షకులకు ఒక అద్భుతమైన సినిమా అనుభూతిని అందించడమే తమ ప్రధాన లక్ష్యమని మేకర్స్ పేర్కొన్నారు. ఎస్‌విసి 63'గా పిలవబడుతున్న ఈ సినిమా ప్రస్తుతం అత్యంత కీలకమైన ముంబై యాక్షన్ షెడ్యూల్‌కు సిద్ధమవుతోంది. 2027 ఈద్ కానుకగా ఈ చిత్రాన్ని విడుదల చేయడానికి సన్నాహాలు జరుగుతుండగా, ఇందులో భాగంగా ఆగస్టు 6 నుంచి ముంబైలో భారీ యాక్షన్ షెడ్యూల్ ప్రారంభం కానుంది. దాదాపు ఆరు వారాల పాటు సాగనున్న ఈ షెడ్యూల్‌లో మూడు భారీ యాక్షన్ సీక్వెన్స్‌లతో పాటు వందలాది మంది జూనియర్ ఆర్టిస్టులతో కూడిన పెద్ద ఎత్తున క్రౌడ్ సీన్స్ చిత్రీకరించనున్నారు. సెప్టెంబర్ అంతటా ఈ షూటింగ్ కొనసాగనుండగా, అక్టోబర్ నాటికి యాక్షన్ పార్ట్ మొత్తాన్ని పూర్తి చేయాలని చిత్ర యూనిట్ టార్గెట్ పెట్టుకుంది. సల్మాన్ ఖాన్ స్టంట్స్‌తో పాటు జనాల మూవ్‌మెంట్ కూడా చాలా కీలకంగా ఉండే ఈ షెడ్యూల్‌లో ప్రముఖ నటి నయనతార కూడా యూనిట్‌తో చేరనున్నట్లు తెలుస్తోంది. సాధారణంగా 120 కోట్లకు పైగా రెమ్యునరేషన్ తీసుకునే సల్మాన్ ఖాన్, ఈ సినిమా కోసం దానిని సుమారు 70 కోట్లకు తగ్గించుకున్నారని, నిర్మాత రఫీ కాజీతో ఉన్న స్నేహం కారణంగానే ఈ ఫీజు తగ్గింపు జరిగిందని గతంలో వార్తలు వచ్చాయి. అయితే వీటిపై ఎలాంటి



అధికారిక ప్రకటన లేనప్పటికీ, ఇప్పుడు మేకర్స్ ఆ వార్తలను పూర్తిగా కొట్టిపారేశారు.

# శూర్పణఖ పాత్ర సంక్లిష్టమైనది: రకుల్

మునుపెన్నడూ చేయని శూర్పణఖ అనే కొత్త పాత్రతో 'రామాయణ' సినిమాలో అలరించడానికి రకుల్ ప్రీత్ సింగ్ సన్నద్ధమవుతోంది. ఈ నేపథ్యంలోనే ఓ అభిమాని 'మీరీ పాత్రను అంగీకరించడానికి కారణమేంటని అడగ్గా.. దీనికి సామాజిక మాధ్యమాల వేదికగా బదులిస్తూ.. ఓ పోస్ట్ పెట్టింది రకుల్. శూర్పణఖ పాత్రను ఒప్పుకోవడానికి కారణం ఆమెలోని సంక్లిష్టత. చరిత్ర తరచుగా ఆమెను కేవలం ఒకే ఒక్క ఘట్టం ద్వారా మాత్రమే గుర్తుంచుకుంటుంది. కానీ ఆమె కథ వెనుక అంతకు మించి ఎన్నో విషయాలు దాగి ఉన్నాయి. ఒక నటిగా ప్రేక్షకుల్లో ఇప్పటికే ఉన్న పాత ఆలోచలను, అభిప్రాయాలను మార్చేలా ఉండే వైవిధ్యమైన పాత్రలు చేయడం నాకు ఎంతో ఉత్సాహాన్ని ఇస్తుంది. అందుకే ఈ ఛాలెంజింగ్ పాత్రకు ఒకే చెప్పా. 'రామాయణ' థియేటర్లలోకి వచ్చినప్పుడు ప్రేక్షకులు ఈ శూర్పణఖ పాత్రను ఒక కొత్త కోణంలో, విశాలమైన మనసుతో అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నానని ఆ పోస్ట్‌లో పేర్కొంది.



# కరుప్పు విడుదల సమయంలో ఆర్థిక ఇబ్బందులు

### జ్యోతికి సమయానికి ఆదుకుందన్న సూర్య

ఇటీవల 'కరుప్పు'తో విజయాన్ని అందుకున్నారు అగ్ర కథానాయకుడు సూర్య. అయితే ఈ సినిమా సమయంలో ఎదుర్కొన్న ఆర్థిక ఇబ్బందులను, ఆ క్లిష్ట సమయంలో తన భార్య జ్యోతిక అందించిన మద్దతును తాజాగా గుర్తు చేసుకున్నారు. ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో సూర్య ఈ అంశంపై మాట్లాడారు. కరుప్పు సినిమా విడుదలకు ముందు చివరి నిమిషంలో ఆర్థిక పరమైన, పంపిణీ సమస్యలు ఎదురయ్యాయి. ఆ సమయంలో సినిమాను థియేటర్లలో ప్రదర్శించడం కోసం అదనపు రుణాలు తీసుకోవాల్సి వచ్చింది. అది మా కుటుంబానికి పెద్ద రిస్క్.కానీ,జ్యోతిక నాపై ఉంచిన నమ్మకమే నేను ధైర్యంగా ముందడుగు వేసేలాచేసింది. ఆ రిస్క్ విషయంలో ఆమె నాకు కొండంతఅండగా నిలిచిందనిసూర్య పేర్కొన్నారు. దీనిపై ఇదే ఇంటర్వ్యూలో జ్యోతిక స్పందిస్తూ.. ఆ సినిమా విషయంలో పూర్తి ఘనత సూర్యకే చెందుతుందన్నారు. నేను ఈ ప్రశంసను స్వీకరించను. మేము ఏ నిర్ణయమైనా కలిసే తీసుకుంటాం. పిల్లల పెంపకం విషయంలోనూ మేమిద్దరం ఎప్పుడూ ఒకే అభిప్రాయంతో ఉంటాం. ముందు మేం చర్చించుకుని తర్వాత పిల్లలకు వివరిస్తాంఅని తెలిపారు. ఇక 'కరుప్పు' గురించి సూ ర్య మాట్లాడుతూ.. ఆర్.జే బాలాజీ ఈ ప్రాజెక్ట్ కోసం దాదాపు రెండున్నర సంవత్సరాలు కష్టపడ్డారని అన్నారు. ఈ సినిమా విజయం చాలామంది జీవితాలను మార్చేసిందని తెలిపారు. ఫైనాన్షియర్లు కూడా సహకరించారని వెల్లడించారు. సూర్య, త్రిష ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన 'కరుప్పు' చిత్రం బాక్సాఫీస్ వద్ద రూ.300 కోట్లకు పైగా వసూలు చేసి విజయాన్ని సొంతం చేసుకుంది.

